


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 30-07-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 274 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువే

- ప్రతి అడుగులోను విద్యార్థుల భవిష్యత్తు గురించే ఆలోచిస్తున్నా
- భవిష్యత్తు కోసం 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం
- విద్యార్థులకు రూ.693.81 కోట్లను విడుదల

### జగనన్న విద్యా దీవెన రెండో విడత ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి : ఈ ఏడాదికి గాను జగనన్న విద్యా దీవెన రెండో విడత సొమ్మును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. దాదాపు 10.97 లక్షల మంది విద్యార్థులకు రూ.693.81 కోట్లను విడుదల చేశారు. నిరుపేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి సకాలంలో, బకాయిలు లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నారు. ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికమే ఆ పిల్లల తల్లులకే చెల్లించి, వారే కాలేజీలకు ఫీజులు కట్టేలా చేసి పేదల ఇంట విద్యా జ్యోతులు వెలిగిస్తున్నారు. విద్యా తరువాయి 2లో..

## రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించండి

### రైల్వే మంత్రితో భేటీలో వైఎస్సార్సీపీ ఎంపీల విజ్ఞప్తి



న్యూఢిల్లీ : విశాఖపట్నం కేంద్రంగా ప్రకటించిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను త్వరితగతిన ప్రారంభించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు విజ్ఞప్తి చేశారు. వి.విజయసాయి రెడ్డి సారధ్యంలో పార్టీ ఎంపీలు గురువారం పార్లమెంట్ భవనంలోని కార్యాలయంలో రైల్వే మంత్రితో భేటీ అయ్యారు. రాష్ట్రంలో వివిధ రైల్వే ప్రాజెక్ట్‌ల అమలును వేగవంతం చేయాలని కోరుతూ వారంతా సంతకం చేసిన వినతి పత్రాన్ని మంత్రికి అందచేశారు. భేటీలో విజయసాయి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్ట్‌ల స్థితిగతులను మంత్రికి వివరించారు.

రెండేళ్ళయినా రైల్వే జోన్ పట్టాలెక్కలేదు.... ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే మంత్రి ప్రకటించి రెండేళ్ళు దాటినా ఇప్పటికీ జోన్ కార్యకలాపాలు ప్రారంభం కాలేదని విజయ సాయి రెడ్డి మంత్రికి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తానికి విస్తరించే తరువాయి 2లో..

## ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్




అమరావతి: జాతీయ విద్యావిధానం వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ఐఐటీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా పాల్గొన్నారు. అదే విధంగా విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నత విద్యాశాఖ స్పెషల్ సీఎస్ సతీష్ చంద్ర, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, సర్వశిక్షా అభయాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రిసెల్వి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ప్రతిఒక్కరికీ సొంతిల్లు ఉండాలన్నది సీఎం జగన్ సంకల్పం

### మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి: పడిపోయిన టీడీపీని లేపడానికి ఎల్లో మీడియా ప్రయత్నాలు చేస్తోందని.. చంద్రబాబు చెప్పిన అవాస్తవాలను ప్రముఖంగా ప్రచురిస్తున్నాయని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ తరువాయి 2లో..

## సచివాలయాల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు




అమరావతి: డీజీపీ ఆదేశాల మేరకు డీఐజీలు, ఎస్పీలు ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో గ్రామ, వార్డు సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను తనిఖీ చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో అందిస్తున్న సేవలతో పాటు గ్రామ, వార్డు సచివాలయంలో వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది, వారి విద్యార్హతలు, వారు అందించే సేవలను అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ నుంచి స్వయంగా వివరాలను తెలుసుకున్నారు. సచివాలయాల పరిధిలో నివసించే ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలను అర్హత కలిగిన వారికి తరువాయి 2లో..




## జగనన్న విద్యాదీవెన రెండవ విడత క్రింద జిల్లాలో 96,403 మంది విద్యార్థులకు రూ 59.96 కోట్లు జమ

### జిల్లా కలెక్టరు డా. ఎ.మల్లిఖార్జున





విశాఖపట్నం : పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివించాలన్న లక్ష్యంతో 'జగనన్న విద్యాదీవెన' కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందని, ప్రతి పేద విద్యార్థికి చదువుకు అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం జగనన్న విద్యాదీవెన రెండవ విడత కింద 10.97 లక్షల మంది విధ్యార్థులకు రూ 693.81 కోట్ల ఆర్థిక సహాయన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి, తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుండి బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి జమగావించారు. స్థానిక కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు డా. ఎ.మల్లిఖార్జున, జి.వి.ఎం.సి మేయరు గొలగాని హరి వెంకటకుమారి, జె.సి-3 ఆర్. గోవిందరావు, జెడి (ఎస్.డబ్ల్యు) రమణమూర్తి పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. తదుపరి కలెక్టరు మరియు నగర మేయరు రూ.59,96,28,005/- చెక్కును 96403 మంది విద్యార్థుల తల్లులకు అందజేశారు. ఈ సందర్భముగా కలెక్టరు విలేఖరులతో మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ పథకం అంతా పారదర్శకంగాను, సులభంగాను ఉండి లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ కాబడుతుందన్నారు.



# విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెండవ విడత జగనన్న విద్యా దీవెన విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి**



శ్రీకాకుళం : విద్యార్థులు ఉన్నత చదవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. గురువారం విజయవాడ నుంచి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెండవ విడత జగనన్న విద్యా దీవెన నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల 97 వేల మంది విద్యార్థులకు 694 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు చెప్పారు. నేరుగా విద్యార్థులు తల్లిదండ్రులు బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివితేనే తలరాతలు మారుతాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఇతరులకు శత శాతం ఫీజు రీ ఎంబార్స్ మెంట్ ఉంటుందని చెప్పారు.

చదువులకు పిల్లలు తల్లిదండ్రులు అప్పులు అవ్వకుండా ఉండేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకాలతో పిల్లలు భవిష్యత్తు మార్చడానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ప్రతీ త్రైమాసికానికి నేరుగా విద్యార్థులు తల్లులు ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రెండవ విడత జగనన్న వసతి దీవెన డిశంబరులో విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, పాతపట్నం, రాజాం శాసన సభ్యులు రెడ్డి శాంతి, కంబాల జోగులు, కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, కళింగ కోమటి కార్పొరేషన్ చ్కెర్మన్ అందవరపు సూరిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎ. రత్నం, గిరిజన సంక్షేమ శాఖ డిడి కమల, బిసి సంక్షేమ శాఖ డిడి కృతిక, రిట్కెర్డ్ సెట్ శ్రీ సిఇఓ సూరంగి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 32,81,08,342 రూపాయల చెక్కును విద్యార్థులకు అందజేశారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**- జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు**



విశాఖపట్నం : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, శానిటరీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన 3వ జోన్ 21, 27వ వార్డుల పరిధిలోని పాండురంగా పురం, సిబిఎమ్ కాంపౌండ్, అమర్ నగర్, టింపనీ స్కూలు, సంపత వినాయక గుడి తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ మొదలైనవి నియంత్రిచుటకు లార్వా నిర్మూలనా కార్యక్రమం చేపట్టాలని, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయించాలని ఎఎంఒహెచ్ ని ఆదేశించారు. సిబిఎమ్ కాంపౌండ్ లో డెంగ్యూ కేసు వచ్చిన దృష్ట్యా అధికారులను అప్రమత్తం చేసి తగు సూచనలు ఇచ్చారు.

వారంలో ఒక్క రోజు "డ్రై" డే ఉండే విధంగా చూడాలని, ఎక్కువ నీటి నిల్వలు లేకుండా చూడాలని, ఇండ్ల పరిసరాలలో కొబ్బరి బొండాలు, పూల కుండీలులోని నీరు నిల్వలేకుండా చూడాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. డోర్ టు డోర్ చెత్త సేకరించే పద్దతిని పరిశీలించి తడి%--పొడి చెత్త వేరు వేరుగా తీసుకోవాలని, పారిశుధ్యం నిర్వహణలో అలసత్వం ప్రదర్శించరాదని ఆదేశించారు. శానిటరీ కార్యదర్శులు వారి సచివాలయ పరిధిలోని విధులను పారిశుధ్య కార్మికులచే దగ్గరుండి పని చేయించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎఎంఒహెచ్ రమణ మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వార్డు శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి గురువారం 5వ జోన్ 41వ వార్డులోని సుబ్బలక్ష్మి నగర్ నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దక్షిణ నియోజక వర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఏపీ హెల్త్ సిస్టం స్ట్రెంతనింగ్ మరియు జాతీయ ఆరోగ్య పథకం నిధుల నుండి 80 లక్షల అంచనా వ్యయంతో నేడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేయడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, పనులు వెంటనే ప్రారంభించి ప్రజలకు ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ప్రతి వార్డులో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని, పేద ప్రజల కొరకు నవరత్నాలులో భాగంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, అయిదవ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్ పి. శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువే

దీవెన రెండో విడత సొమ్ము విడుదల కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. "పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువే.. ప్రతి అడుగులోను విద్యార్థుల భవిష్యత్తు గురించే ఆలోచిస్తున్నాం. ప్రతీ ఒక్కరూ బాగా చదువుకోవాలనేది నా తాపత్రాయం. ఇందులో భాగంగానే జగనన్న విద్యా దీవెన అనే మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. తల్లిదండ్రులకు భారం లేకుండా విద్యాదీవెన అమలు చేస్తున్నాం. దేవుడి ఆశీస్సులతోనే ఇదంతా చేయగల్గుతున్నాం. ప్రతి పేద విద్యార్థికి చదువు అందుబాటులోకి రావాలన్నదే మా ప్రభుత్వం లక్ష్యం. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల భవిష్యత్తు కోసం 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం" అన్నారు.

**పిల్లలకు మన తరపున ఇచ్చే ఆస్తి చదువు..**

ఈరోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. దేవుడి దయతో అక్షరాలా 10.97లక్షల పైచిలుకు పిల్లలకు దాదాపు రూ.694 కోట్లు నేరుగా 9,88,437 మంది తల్లుల ఖాతాల్లోకి జమచేస్తున్నాం. ఈ రాష్ట్రంలో ప్రతిచెల్లెమ్మ, ప్రతి తమ్ముడు బాగా చదవాలని, వాళ్లకు మన తరపు నుంచి ఇవ్వదగ్గ ఆస్తి ఏదైనా ఉందంటే అంది చదువే అని నేను చాలా గట్టిగా నమ్ముతాను. మనసా, వాచా, కర్మేణా సంపూర్ణఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలన్న తపన, తాపత్రయం ప్రతి అడుగులోనూ కనిపిస్తుంది. దేవుడి దయ వలన ఈ కార్యక్రమం ఇవాళ చేయగలుగుతున్నాం.

**ఉన్నత చదువులతోనే పేదరిక నిర్మూలన...**

కొన్ని కొన్ని విషయాలను మనం పరిగణలోకి తీసుకొంటే ఇంకా మనం చాలా వెనకబాటులో ఉన్నాం. రాష్ట్రంలో చదువురాని వారు 2011 లెక్కలప్రకారం 33శాతం మంది ఉన్నారు. దేశంలో సగటు చూస్తే వీరు 27శాతం మంది ఉన్నారు. దేశం కన్నా రాష్ట్రం ఇంకా తక్కువ స్థానంలో ఉంది. 18 సంవత్సరాల నుంచి 23 సంవత్సరాల వయస్సులో ఉన్న పిల్లలు ఇంటర్ పూర్తైన తర్వాత ఎంతమంది కాలేజీలకు వెళు తున్నారని చూస్తే.. ఆశ్చర్యకరమైన నంబర్లు కనిపిస్తున్నాయి. మనం బ్రిక్స్‌దేశాలతో పోల్చిచూసుకుంటాం. ఇవన్నీ ఒకేరకమైన ఎకానమీ ఉన్న దేశాలు. బ్రిక్స్ అంటే బ్రెజిల్, రష్యా, చైనా, సౌతాఫ్రికా, ఇండియా దేశాలతో సరిపోల్చి చూస్తాం. ఈ వయస్సు పిల్లలు ఎంత మంది ఇంటర్ తర్వాత కాలేజీలకు పోతున్నారో చూస్తే.. బ్రెజిల్‌లో దాదాపు 51.8 శాతం, రష్యాలో 83.4 శాతం, చైనాలో 54.7 శాతం పిల్లలు చేరుతున్నారు. మన దేశంలో కేవలం 27శాతం మాత్రమే కాలేజీలకు వెళ్తున్నారు. దాదాపు 73శాతం మంది పిల్లలకు ఇంటర్మీడియట్ అయిన తర్వాత కాలేజీల్లో చేరడంలేదు. పిల్లలు పై చదువులు చదవకపోతే, పై స్థాయి ఉద్యోగాలు సాధించలేకపోతే పేదరికాన్ని ఎప్పుడూ తీసేయలేం.

**నూరు శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్**

ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్,మెడిసిన్ చదువుతున్న పిల్లలకు పూర్తిగా నూరుశాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో రెండో సంవత్సరం కూడా అడుగులు బాగా ముందుకు వేయగలిగాం. దేశంలో ఎక్కడా లేని విధంగా బకాయిలు లేకుండా, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రతి త్రైమాసికానికి తల్లుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నాం. వారు కాలేజీలకు వెళ్లి డబ్బులు కట్టే పరిస్థితి ఉంది. దీనివల్ల దాదాపు 10.97 లక్షల మంది పిల్లలకు మేలు జరుగుతుంది. అందులో భాగంగా ఈయేడాది రెండో విడత కింద రూ.694 కోట్లు విడుదల చేస్తున్నాం.

**రెండేళ్లలో విద్యారంగంలో ఖర్చు** విద్యారంగంలో ఇప్పటివరకూ మనం చేసిన ఖర్చు ఈ రెండు సంవత్సరాల కాలంలోనే జగనన్న అమ్మ ఒడి ద్వారా 44,48,865 మంది తల్లులకు రూ.13,022 కోట్ల రూపాయలు జమచేశాం. జగనన్న విద్యాదీవెన ద్వారా 18,80,934 మందికి రూ. 5,573 కోట్ల రూపాయలు, జగనన్న వసతి దీవెన ద్వారా 15,56,956 మందికి రూ. 2,270 కోట్ల రూపాయలు, జగనన్న గోరుముద్దద్వారా రూ. 36,88,618 మందికి రూ.1600 కోట్లు, జగనన్న విద్యాకానుక ద్వారా 45 లక్షల మంది పిల్లలకు మేలు జరిగేలా, రూ.650 కోట్ల రూపాయలు, మనబడి నాడు %--% నేడు కింద తొలిదశలో 15,205 స్కూళ్లల్లో రూ. 3564 కోట్లు మౌలిక సదుపాయాల అభివృద్ధికోసం ఖర్చుచేశాం. మొత్తంగా 1,62,75,373 మందికి 26,677.82 కోట్లు విద్యారంగం మీదనే ఖర్చు చేశాం.

**వసతి దీవెన**

వసతి దీవెన మొదటి విడత ఏప్రిల్‌లో ఇచ్చాం, మళ్లీ డిసెంబర్‌లో రెండో విడత ఇస్తాం. వసతి దీవెన కింద ఐటీఐ విద్యార్థులకు రూ.10వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ చదువుతున్న వారికి రూ.20వేల రూపాయలు వసతి, భోజనం కోసం ఇస్తున్నాం. విద్యాదీవెన, వసతి దీవెన రెండు కార్యక్రమాలతో పిల్లలకు మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నాను.

పిల్లలకు భవిష్యత్తులో మంచి జరగాలని, గొప్ప ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని తపన,ఆరాటంతో చేస్తున్న ఈ కార్యక్రమానికి దేవుడి దీవించాలని, మీ అందరి చల్లని దీవెనలు, ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాను అని సీఎం జగన్ తన ప్రసంగం ముగించారు. అనంతరం ఈ ఏడాది రెండవ విడత విద్యాదీవెనలో భాగంగా దాదాపు 10.97 లక్షల మంది విద్యార్థులకు రూ.693.81 కోట్లను కంప్యూటర్‌లో బటన్ నొక్కి నేరుగా తల్లుల ఖాతాలో జమ చేశారు.

ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, ఆహార పౌర సరఫరాలశాఖ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని), ఉన్నత విద్యాశాఖ స్పెషల్ సీఎస్ సతీష్ చంద్ర, ఏపీఎస్‌సీహెచ్‌ఈ ఛైర్మన్ కె హేమచంద్రారెడ్డి, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి గంధం చంద్రుడు, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ కె హర్షవర్ధన్, కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

మొదటి పేజీ తరువాయి

## రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించండి

దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను ప్రారంభిస్తే ఏటా రమారమి 13 వేల కోట్ల రూపాయల ఆదాయంతో దేశంలోనే అత్యధిక లాభసాటి అయిన జోన్‌గా రాణిస్తుంది. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం వంటి పోర్టులకు ఈ జోన్ ద్వారా అందించే రైలు రవాణా సేవలు గణనీయంగా మెరుగుపడతాయి. దీని వలన రాష్ట్రంలో వాణిజ్య, పారిశ్రామిక వర్గాలకు ఎంతగానో అవసరమైన రవాణా అవసరాలు నెరవేరతాయి. రైల్వేకి కూడా గణనీయమైన ఆదాయం లభిస్తుందని విజయసాయి రెడ్డి రైల్వే మంత్రికి వివరించారు. అందువలన ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను త్వరితగతిన ప్రారంభించాలని ఆయన కోరారు. విశాఖ కేంద్రగా వాల్తేరు డివిజన్‌ను కొనసాగించాలి... రైల్వేలో అత్యధిక ఆదాయం వచ్చే డివిజన్లలో విశాఖపట్నం కేంద్రంగా ఉన్న వాల్తేరు డివిజన్ ఒకటని విజయసాయి రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దేశంలోని కొన్ని రైల్వే జోన్లకంటే కూడా వాల్తేరు డివిజన్ అత్యధిక ఆదాయం సంపాదిస్తోంది. తూర్పు కోస్తాలో అత్యధిక ఆదాయం గడించే డివిజన్లలో వాల్తేరు డివిజన్‌దే అగ్రస్థానం. నానాటికీ పురోగమిస్తున్న వాల్తేరు డివిజన్‌ను రద్దు చేసి విశాఖపట్నం నగరాన్ని విజయవాడ డివిజన్ కిందకు తీసుకురావాలన్న ఆలోచన ఘోర తప్పిదం అవుతుందని విజయసాయి రెడ్డి రైల్వే మంత్రికి స్పష్టం చేశారు. వాల్తేరు డివిజన్ రద్దు వలన కొత్త సమస్యలు కోరి తెచ్చుకున్నట్లవుతుందని కూడా ఆయన చెప్పారు. వాల్తేరు డివిజన్‌లో ప్రస్తుతం జరిగే కార్యకలాపాలను విశాఖపట్నం నుంచి 350 కిలోమీటర్ల దూరంలోని విజయవాడ డివిజన్‌కు తరలించడం వలన నిర్వహణా సమస్యలు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సమస్యలు ఉత్పన్నమై ప్రమాదాల సమయంలో రైల్వే యంత్రాంగం స్పందించే వేగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని చెప్పారు. అలాగే విశాఖపట్నంలోని వాల్తేరు డివిజన్‌లో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. కంటైనర్ టెర్మినల్స్, లోకో షెడ్, వాగన్ వర్క్‌షాప్, 2300 మంది సిబ్బందికి సరిపడ స్టాఫ్ క్వార్టర్లు ఉన్నాయి. వాల్తేరు డివిజన్‌ను విశాఖపట్నంలో కొనసాగించడం వల రైల్వే అదనంగా ఎలాంటి ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు. కాబట్టి 125 ఏళ్ళనాటి వాల్తేరు డివిజన్‌ను రద్ద చేయడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను గాయపరచవద్దని విజయసాయి రెడ్డి రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**మరో 5 విస్టాడోమ్ కోచ్‌లు కేటాయించండి...**

ప్రకృతి రమణీయ దృశ్యాలతో కనువిందు చేసే బీచ్‌లు, తూర్పు కనుమలు, ఘాట్‌లు, గుహలతో విశాఖపట్నం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంది. తూర్పు తీరానికే ఆభరణంగా విరాజిల్లుతున్న విశాఖపట్నంలోని పర్యాటక ప్రాంతాలను ఏటా దేశ విదేశాలకు చెందిన లక్షలాది మంది పర్యాటకులు సందర్శిస్తుంటారని విజయసాయి రెడ్డి రైల్వే మంత్రికి వివరించారు. విశాఖపట్నం నుంచి అరకులోయ మధ్య నడిచే రైలుకు అనుసంధానించిన విస్టాడోమ్ కోచ్‌కు పర్యాటకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. విస్టాడోమ్‌కు పర్యాటకుల నుంచి అత్యధికడిమాండ్ ఉన్నప్పటికీ అదనపు విస్టాడోమ్ కోచ్‌లు ఏర్పాటు చేయడంలో రైల్వే శాఖ విపరీతమైన అలసత్వం ప్రదర్శిస్తోందని విజయసాయి రెడ్డి అన్నారు. అదనపు విస్టాడోమ్ కోచ్‌లు కావాలని గత ఏడాది మార్చిలో రాజ్యసభలో నేను చేసిన విజ్ఞప్తిపై స్పందించిన అప్పటి రైల్వే మంత్రి త్వరలోనే మరిన్ని కోచ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ విశాఖ-అరకు రైలుకు కేటాయించిన విస్టాడోమ్ కోచ్‌లను ఇతర ప్రాంతాలకు తరలించేస్తున్న విషయాన్ని ఆయన రైల్వే మంత్రి దృష్టికి తీసుకువస్తూ విశాఖ-అరకు మధ్య నడిచే రైలుకు అదనంగా మరో 5 విస్టాడోమ్ కోచ్‌లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో కంటైనర్ తయారీ విభాగాన్ని నెలకొల్పండి... ఆంధ్రప్రదేశ్‌లో ఒక మేజర్ పోర్ట్, అయిదు సాధారణ పోర్టులు, 10 నోటిఫైడ్ పోర్టులు ఉన్నాయి. ఇవన్నీ కలిపి ఏడాదికి 170 మిలియన్ టన్నుల కార్గోను హ్యాండిల్ చేస్తున్నాయి. గుజరాత్ తర్వాత అత్యధిక కార్గో హ్యాండ్లింగ్ రాష్ట్రంలోని పోర్టులలోనే జరుగుతోంది. రామాయపట్నం పోర్టు నిర్మాణం కూడా పూర్తయితే మరో 15 మిలియన్ టన్నుల కార్గో హ్యాండిల్ చేసే సామర్ధ్యం వస్తుంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో కంటైనర్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం వలన రవాణా ఖర్చుల భారం బాగా తగ్గుతుందని విజయసాయి రెడ్డి అన్నారు. కాబట్టి చిత్తూరు జిల్లా మన్నవరంలో ఉన్న ఎన్‌టీపీసీ-బీహెచ్‌ఈఎల్ ఆవరణలో ఈ కంటైనర్ తయారీ విభాగాన్ని నెలకొల్పాలని ఆయన రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలి... రైల్వేలో నియామకాల కోసం దేశంలో 21 ప్రాంతాల్లో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం బోర్డు లేదు. దీని వలన రాష్ట్రానికి చెందిన ఉద్యోగార్ధులు ఆర్‌ఆర్‌బీ పరీక్షలు రాయడానికి అటు సికింద్రాబాద్ లేదా భువనేశ్వర్‌కు వెళ్ళాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు ఆవశ్యకత ఉన్నందున దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా ఆయన కోరారు. అలాగే చాలా కాలంగా సాగుతున్న నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, కర్నూలులో కోచ్ వర్క్‌షాప్ నెలకొల్పాలని, విజయవాడ- విశాఖపట్నం మధ్య మూడో రైల్వే లైన్ నిర్మాణం చేపట్టాలని, తిరుపతి-పాకాల- చిత్తూరు-కట్పడి మధ్య డబుల్ లైన్ నిర్మాణం చేపట్టాలని విజయసాయి రెడ్డి కోరారు.

**రాజరాజేశ్వరిపేట వాసులకు ఊరట కల్పించండి...** విజయవాడ రాజరాజేశ్వరిపేటలోని రైల్వే భూముల్లో మూడు దశాబ్దాలకు పైగా 800 మంది నిరుపేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఆక్రమణలో ఉన్న తమ నివాసాలను క్రమబద్ధం చేయాలని ఆయా కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అందువలన ఆ భూమికి బదులుగా అజిత్ సింగ్ నగర్‌లోని రైల్వే భూములకు సమీపంలోనే ఉన్న 25 ఎకరాల భూమిని రైల్వేకి అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాబట్టి రాజరాజేశ్వరిపేటలోని ఆక్రమిత రైల్వే భూమికి బదులుగా ఈ భూమిని తీసుకునేలా చర్యలు తీసుకోవాలని విజయసాయి రెడ్డి రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీల బృందంలోవిజయసాయి రెడ్డితోపాటు పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ, మార్గాని భరత్, ఆళ్ళ ఆయోధ్య రామిరెడ్డి, డాక్టర్ బీవీ సత్యవతి, మతి గొడ్డేటి మాధవి, చింతా అనురాధ ఉన్నారు.

## ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలన్నది సీఎం జగన్ సంకల్పం

సొంతిల్లు ఉండాలన్నది సీఎం జగన్ సంకల్పమని తెలిపారు. పేదలకు కట్టిస్తున్న ఇళ్లపై టీడీపీ కావాలనే తప్పుడు విమర్శలు చేస్తోందని నిప్పులు చెరిగారు. "రాష్ట్రంలో అర్హులందరికీ ఇళ్లు కట్టించి ఇస్తున్నాం. ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు మూడు ఆప్షన్లు ఇచ్చాం. వైఎస్సార్ హయాంలో 21 లక్షలకు పైగా ఇళ్లను కట్టించారు. చంద్రబాబు హయాంలో 6 లక్షల ఇళ్లనే కట్టించారు. సీఎం జగన్ 28 లక్షల 30 వేల ఇళ్లు కట్టిస్తున్నారు. జగనన్న కాలనీల్లో 340 ఎస్ఎఫ్‌టీతో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని" మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. "చంద్రబాబు సర్కార్ టెక్నాలజీ పేరుతో టిడ్కో ఇళ్లను ముంచేసింది. వాటికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు. టిడ్కోలో తీసుకునేవారికి రూ.5.5 లక్షల విలువైన ఇంటిని రూ.1 కే ఇస్తున్నాం. ప్రభుత్వం ఇల్లు ఉచితంగా ఇస్తే ఎక్కడ మంచి పేరు వస్తుందో అనే బాధతో చంద్రబాబు విమర్శలు చేస్తున్నారు. ఆనాడు టిడ్కో ఇళ్ల పేరుతో టీడీపీ దోచుకుంటే ఎల్లోమీడియా ప్రశ్నించిందా?. 2014లో టీడీపీ అవకాశం ఇస్తే అభివృద్ధి చేయలేదనే ఓడించారని" మంత్రి బొత్స అన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్‌పై ప్రతి పైసా కేంద్రం పెట్టాలని.. చంద్రబాబు తన కమీషన్ల కోసం రాజీ పడ్డారని బొత్స దుయ్యబట్టారు. అంచనాలు తగ్గించినా ఒప్పుకున్నారన్నారు. మేం చట్టం ప్రకారం, కేటాయింపుల ప్రకారం వెళ్ళాలని కోరామని మంత్రి బొత్స సత్యనారాయణ వివరించారు.

## సచివాలయాల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

అందేలా చేస్తున్న చర్యలను పరిశీలిస్తున్నారు. సచివాలయాల పరిధిలో నివసిస్తున్న మహిళల రక్షణకు, సైబర్ నేరాల నియంత్రణకు, అసాంఘిక కార్యక్రమాల నియంత్రణకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను మహిళా పోలీసులు అధికారులకు వివరించారు. మహిళా పోలీసుల సేవలతో ప్రజలకు పోలీసు శాఖ మరింత చేరువయ్యేందుకు అవసరమైన చర్యలు, కార్యాచరణ చేపడతామని గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి అధికారులు తెలిపారు.

## ఘనంగా మరిడిమాంబ పండుగ



అచ్యుతాపురం : మండలంలో హరిపాలెం గ్రామంలో గురువారం మరిడిమాంబ పండుగ ఘనంగా నిర్వహించారు . ఉత్సవ కమిటి ఆద్వర్యంలో కరోనా నిబంధనలు పాటిస్తూ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు . అమ్మవారు పండుగ సందర్బంగా శరగడం చందు , సంతు దంపతులు , శరగడం రమేష్ , దివ్య దంపతులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు .

# పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుంది

## - ఎమ్మెల్యే అధీప్ రాజ్



సబ్బవరం : సబ్బవరం మండల వైఎస్ఆర్సీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం సాయంత్రం స్థానిక జియస్ కన్వెన్షన్ యందు జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిగౌరవ శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ మరియు నియోజకవర్గ ఇంఛార్జ్ అన్నంరెడ్డి అజయ్ రాజ్ పాల్గొన్నారు. అనంతరం పార్టీ కోసం మొదటి నుండి అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు న్యాయం జరిగేలా పార్టీ అనుబంధ కమిటీల నియామకం చేపట్టారు. నూతన సమన్వయ కమిటీ లో చేరిన సాలాపు వెంకటేశ్వరరావు మరియు రాపేటి రాము అభినందించారు. అదే విధంగా వైఎస్సార్సీపీ మహిళ అధయక్షురాలు గా బంతికొళ్ళ పద్మ, యువజన విభాగ అధ్యక్షులుగా యడ్ల నాయుడు, ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులుగా పాలిసెట్టి సురేష్ రాజ్, రైతు సంఘం అధ్యక్షుడు గా గోర్లి నూకరాజు, మండల సేవాదళ్ అధ్యక్షులుగా తాటిపాముల శేఖర్ గారు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అందరినీ ఎమ్మెల్యే దుశాలువతో సత్కరించారు. పార్టీ కోసం కష్టపడే వారికి ఎల్లపుడూ తగిన విధంగా గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటాన రాము, తుంపాల అప్పారావు, నారాయణమూర్తి, సబ్బవరపు ముత్యాల నాయుడు, వనం అత్చింనాయిడు, వడ్డాది అప్పలరాజు, కోటాన వెంకటరమణ, మోపాడ అప్పారావు, బోని నాయుడు, కర్రీ బాబు, మండల లక్ష్మణ వైఎస్సార్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరవ ఆచార్యులుగా గుర్తింపు

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



వీసీ ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న ఆచార్యులు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పనిచేసి పదవీ విరమణ చేసిన నలుగురు ఆచార్యులకు గౌరవ ఆచార్యులుగా వర్సిటీ గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో...

రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగ విశ్రాంత ఆచార్యులు జి.సత్య నారాయణ, ఎం.మధుసూధన రావు, జి.సుదర్శన రావులు, మేథ మేటిక్స్ విభాగం నుంచి ఆచార్య కె.కె.ఎం శర్మలను హానరరీ ప్రొఫెసర్లుగా గుర్తిస్తూ ఉత్తర్వు లను అందించారు. విభాగంలో చురుకైన భూమిక పోషిస్తూ, బోధన జరపాలని వీసీ సూచిం చారు. పూర్తిస్థాయిలో విద్యార్థు లకు జ్ఞానాన్ని అందించడం లక్ష్యంగా పనిచేయాలన్నారు.

# వైసీపీ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలిగా

## బంతికోల పద్మ నియామకం



సబ్బవరం: సబ్బవరం వైసీపీ మండల పార్టీ అధ్యక్షురాలిగా బంతికోల పద్మ ను పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ నియమించారు. బంతికోల పద్మ గత కొన్నాళ్లుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనే వారు. ఆమె వైసీపీ పార్టీ నవరత్న పథకాలకు ఆకర్షించి వైసీపీ పార్టీ లో చేరారు. అప్పటినుండి క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొంటున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అంతేకాకుండా పేదవారికి సహాయం, అన్నదానం, వస్త్రధానం చేస్తున్నారు. కోవిడ్-19 సమయంలో పేదవారికి అన్నదానం చేశారు. నిజమైన పెదవారిని గుర్తించి జగనన్న ఇండ్ల స్థలా లను కొంతమంది కి ఇప్పించారు. మహిళలలో బంతికోల పద్మకు మంచి గుర్తింపు ఉంది. నిస్వార్థంగా మహిళల కోసం పద్మ పని చేస్తుందని ఇక్కడ మహిళలు కొంతమంది అంటున్నారు గురువారం బంతికోల పద్మ ఆమె నివాసం వద్ద విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నియ మించినందుకు పెందుర్తి ఎమ్మెల్యే అధీప్ రాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలో పేతానికి కృషి చేస్తానన్నారు. మహిళల కోసం జగనన్న అనేక పథకాలు ప్రవేశ పెట్టారని, జగనన్న మహిళా పక్షపాతి అని అన్నారు. 50 శాతం పద వులు మహిళల కోసం కేటాయిం చారని స్థానిక సంస్థలలోనూ కార్పొరేషన్‌ల లోనూ, నామినేటెడ్ పోస్టుల లోనూ 50 శాతం కేటాయించారన్నారు. నేడు మహి ళల రక్షణ కోసం దిశా చట్టాన్ని ప్రవేశ పెట్టారన్నారు. దిశా యాప్ ను ఉపయోగించుకుంటే మహిళలకు వెంటనే రక్షణ కలుగుతుందన్నారు.

# త్వరలో విశాఖకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాక

## ఆహ్వానించిన అఖిలభారత సైరా రెడ్డి సంక్షేమ సంఘం



విశాఖపట్నం : కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని విశాఖకు సైరా రెడ్డి సంక్షేమ సంఘం ప్రతి నిధులు సాదరంగా ఆహ్వా నించారు. ఆయన కార్యా లయంలో కలిసి దుశాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు డిఎన్. రెడ్డి మాట్లాడుతూ....

రెండు తెలుగు రాష్ట్రాల తరపున అభినందనలు తెలి యజేస్తూ విశాఖలో జరగనున్న అభినందన సభకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. స్వాగతం ని స్వీకరిం చిన కిషన్ రెడ్డి ఆగస్టులో విచ్చేయుటకు సుముఖత తెలిపారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రతినిధి ఎన్ శ్రీనివాస్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి లతో సలహాదారులు గుండు అప్పల రాజు పాల్గొన్నారు. మంత్రి పర్యటన ఖరారు అనంతరం అన్నివర్గాల రెడ్డిల ప్రముఖుల సహకారంతో విశాఖ వేదిక కానుందని డి ఎన్ రెడ్డి తెలియజేశారు.





అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## కరోనాపై అవగాహన సదస్సు

గొలుగొండ : నాసా స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో గొలుగొండ మండలం అమ్మపేట గ్రామంలో కోవిడ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాసా సంస్థ సిబ్బంది, మండల కమ్యూనిటీ ఆర్గనైజర్ రాణి, జిల్లా దళిత ప్రగతి ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి కుపరాల నర్సింగరావు, ఆరోగ్య సిబ్బంది రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి, వెలుగు సిబ్బంది నాగలక్ష్మీ, ఆశ వర్కర్ కుమారి, గ్రామ దళిత నాయకులు మద్దెల శ్రీరామ్మూర్తి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లారస్ ల్యాబ్స్ సేవలు అభినందనీయం

## - ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి



పరవాడ : నాడు నేడు పధకం రెండో విడతలో భాగంగా నాలుగు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో (తెనాలి, కంచికచర్ల, వీరులపాడు, అచ్యుతాపురం, పరవాడ) రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి లారస్ ల్యాబ్స్ తరపున నాలుగు కోట్ల రూపాయల విరాళంగా అందజేశారు.

ఈచెక్కును బుధవారము లారస్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు చావాసత్యనారాయణ మరియు లారస్ ల్యాబ్స్ వైస్ ప్రెసిడెంట్ చావా నరిశింహరావు చేతులుమీదగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అందజేశారు. అనంతరము సిఎం జగన్మోహన్ రెడ్డిలారస్ ల్యాబ్స్ సేవలును కొనియాడారు.

# కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న సనపల బంగారురాజు




కంచరపాలెం : మాధవధార గ్రామ దేవత లైన శ్రీశ్రీశ్రీ కుంచమాంబ, కనక మహాలక్ష్మి, కొత్త మహాలక్ష్మి అమ్మవార్లు పండుగల నేపథ్యం లో కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగ గురువారం కోవిడ్ నేపద్యంలో నిరాడంబరంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి, అమ్మవార్లకు ఆలయ ధర్మకర్త కుమార్తెలు, అల్లుళ్లు మరియు సనపల సత్యనారాయణ దంప తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కనకమహాలక్ష్మి అమ్మవార్లను శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్షులు సనపల బంగారు రాజు, పప్పల గౌరీ శంకర్ రావు, పూజారి ఉదయ్ కుమార్, నంబాల సూర్యారావు, సనపల అనిల్ కుమార్, కూన సతీష్ కుమార్, శ్రీనివాస రావు, షణ్ముఖ రావు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# తిప్పల వంశీరెడ్డి కి అభినందనలు



గాజువాక : 87వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయ కులు ఆధ్వర్యంలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన తిప్పల వంశీ రెడ్డికి 87వ వార్డ్ వైఎస్ఆర్సీపీ సీని యర్ నాయకులు కలిసి శుభాకాంక్షల తెలిపి శాలువాతో సత్కరిం చారు. గురువారం నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో వారు మాట్లా డుతూ ఇంకా ఎన్నో ఉన్నత పద వులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు ఆడారి శ్రీను,,సుబ్బవరపు ఈశ్వరావు,బోండా గోవిందరాజులు, గుంట్ల శ్రీను, జాజులు శ్రీను, దాసరి అప్పడు, గిరాడ అప్పన్న, గాలి ఆనంద్, జె విజయాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన గండి



పరవాడ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు, విజయవాడ లోని క్యాంప్ కార్యాలయంలో కలిసి, నియోజక వర్గంలో జరుగుతున్న పరి స్థితులు గురించి వివరించడం జరిగింది, కార్య కర్తల పై జరుగుతున్న దాడులు విషయంలో మీరు బాగా స్పందిస్తు న్నారు అని చంద్రబాబు బాబు బాబ్జీ ని అభినందించడం జరిగింది. ఇదే విధంగా రాబోయే కాలంలో కార్యకర్త లకు అండగా ఉండమని బాబు సూచించడం జరిగింది. బాబు ని కలిసిన వారిలో గండి రవి కుమార్, తానం సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ, గుర్రంపాలెం మాజీ సర్పంచ్ అజయ్, మాజీ పోర్ట్ ట్రస్టీ గొంప సత్యనారాయణ, వంశీదీప్ ఉన్నారు.

# సచివాలయాలను సందర్శించిన జివిఎంసి కమిషనర్

## - జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డా. జి.సృజన గురు వారం 6వ జోన్ 70వ వార్డు నందు గాజువాక లోని ఎల్.వి. నగర్, చట్టివాని పాలెం, శ్రామిక నగర్, డ్రైవర్స్ కోలనీలో ఉన్న 1086417, 418, 420, 421 సచివాలయాలను సందర్శించి కార్యదర్శుల బయోమెట్రిక్ హాజరు, మూమెంట్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. సచివాలయాలలో ప్రభుత్వ సేవలు వివరాల పట్టిక, సూచిక బోర్డులను, అత్యవసర సేవల ఫోన్ నెంబర్ల వివరాలను, కోవిడ్ నియంత్రణ నియమావళి పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, సేవలు పౌరులకు అందాలనే ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందని, దానిని నిర్వీర్యం చేయరాదని, కార్యదర్శులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం స్థానికంగా నివాసం ఉండాలని తెలియ జేశారు. వార్డ్ మ్యాపింగ్ లో ప్రతి ఇల్లు ట్యాగింగు చెయ్యాలని, కార్యదర్శులు సెలవు పెట్టదలచినచో, ఏమైనా మీటింగులకు వెళ్ళవలసి వచ్చినప్పుడు జోనల్ కమిషనర్‌కు తెలియపరచాలని, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా ఉండాలని, కార్యదర్శులు విధులపై బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో, డైరీలో పనియొక్క పూర్తి వివరాలు నమోదు చేయాలని, ప్రజలు పెట్టుకున్న ఆర్జీలను సకాలంలో నమోదు చేసి పై అధికారులకు పరిష్కారం కొరకు పంపాలని, నిర్ణీతకాలంలో ఆర్జీలను పరిష్క రించని యెడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్షేమ పథకాల కొరకు వచ్చిన అర్హులైన లబ్ధిదారులు నిరాశతో వెనక్కి వెళ్ళకూడదని, అలాగే ఆగష్టు 2వ తేది నుండి 18వ తేదీ వరకు జరిగే ఆన్ లైన్ శిక్షణా తరగతులకు విధిగా హాజరు అవ్వాలని కమిషనర్ సూచించారు.

# విజయభాను సంపాదకీయం

## జల, విద్యుత్ విధానకర్త

దేశ జలవనరుల అభివృద్ధిపై స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్ ఆలోచనలు విశేషంగా దోహదపడిన సంగతి వెలుగులోకి రాలేదు. ఆయన రచనల సంపుటాల్లో కూడా ఇవి చోటుచేసుకోలేదు. 2015లో తెలుగు అకాడమీ వారు ప్రచురించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రసంగాలు రెండవ సంపుటిలో ఈ అంశంపై నాలుగు ప్రసంగ వ్యాసాలు చోటుచేసుకున్నాయి. అంతకు చాలాకాలం పూర్వమే 1993లో కేంద్ర జలసంఘం వారు 'అంబేద్కర్ కంట్రిబ్యూషన్ టు వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్' అనే శీర్షికతో ఒక సమగ్రమైన పుస్తకాన్ని వెలువరించారు.

దేశ జలవనరుల అభివృద్ధిపై పాలసీల రూపకల్పనలో అంబేద్కర్ కృషి పెద్దగా చర్చకు రాకపోయినప్పటికీ అత్యంత ప్రాముఖ్యం కలిగినది. అంబేద్కర్ రెండు సందర్భాల్లో ప్రత్యక్షంగా పాల్గొని జల వనరుల అభివృద్ధి పాలసీలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు. ఒకటి 1942- 46 మధ్యకాలంలో వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సెల్‌లో కార్మిక, పరిశ్రమలు, సాగునీరు, విద్యుత్ శాఖలను నిర్వహించినప్పుడుబీ రెండవది 1947- 52 మధ్యకాలంలో నెహ్రూ మంత్రి వర్గంలో న్యాయశాఖా మంత్రిగా పనిచేసినప్పుడు, జలవనరుల అభివృద్ధికి సంబంధించిన పాలసీలను రూపకల్పన చేయడంలో తన శాఖలకు మార్గనిర్దేశనం చేశారు. 1937లో భారత ప్రభుత్వం కార్మికశాఖను ఏర్పాటుచేసినప్పుడు పరిశ్రమలు, సాగునీరు, విద్యుత్ ఇతర ప్రజా పనుల విభాగాలు కూడా కార్మికశాఖ పరిధిలోనే ఉండేవి. కాబట్టి సాగునీరు, విద్యుదుత్పత్తి, జలవిద్యుత్ ఉత్పత్తి విధానాల రూపకల్పనను 42-46 మధ్య కార్మికశాఖ ఇంఛార్జిగా ఉన్న అంబేద్కర్ చూసుకోవాల్సి వచ్చింది. ఆ క్రమంలో పాలసీ పరమైన అనేక నిర్ణయాలు తీసుకున్నారు. వాటి ఫలితంగా ఈ కింది ప్రణాళికలు రూపొందాయి.

జలవనరుల అభివృద్ధి, విద్యుత్ ఉత్పత్తికి దేశమంతటికీ వర్తించే నిర్దిష్ట పాలసీ రూపకల్పన: ఈ రెండు అంశాలపై సాంకేతిక, పరిపాలనా అంశాలు పర్యవేక్షించడానికి ప్రత్యేకమైన సంస్థలను ఏర్పాటు చేశారు. నాడు అట్లా ఏర్పాటైనదే సెంట్రల్ వాటర్ వేస్, ఇరిగేషన్ నేవిగేషన్ కమిషన్ (సీడబ్ల్యూఐఎన్‌సీ). అన్ని రాష్ట్రాలు, ప్రావిన్స్‌ల ప్రభుత్వాల అంగీకారంతో 1945 ఏప్రిల్‌లో ఈ కమిషన్ ఏర్పాటైంది. ఈ మాతృ సంస్థ నుంచే ఇప్పుడున్న కేంద్ర జల సంఘం, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ పవర్ మొదలైన సంస్థలు, కేంద్ర విద్యుత్ అథారిటీ ఆ తర్వాతకాలంలో ఏర్పాటైనాయి. కేంద్రం, రాష్ట్రాల నిర్వహణలో ప్రధాన నదీజలాల అభివృద్ధికి అథారిటీలను (River Vally Authority) ఏర్పాటుచేయడం కూడా కీలక నిర్ణయం. ఈ కారణంగానే బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో దామోదర్ రివర్ వ్యాలీ అథారిటీ, ఒడిశా రాష్ట్రంలో సోన్ రివర్ వ్యాలీ అథారిటీ, మహానదీ రివర్ వ్యాలీ అథారిటీలు ఏర్పడినాయి. అట్లానే సెంట్రల్ ప్రావిన్స్‌లో చంబల్ రివర్ వ్యాలీ అథారిటీ కూడా ఏర్పాటైంది. మహానది, సోన్ లాంటి అనేక చిన్నా పెద్ద నదులు ప్రవహిస్తున్న ఒడిశా రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిపోవడం పట్ల అంబేద్కర్ అనేకసార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఒడిశాలో నదీజలాల అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. 1945 నవంబర్ 9న కటక్‌లో ఒడిశా నదుల అభివృద్ధిపై జరిగిన సదస్సులో తన అభిప్రాయాలను వెల్లడించారు. ఏ ఇతర ప్రాంతానికి తీసిపోని సహజ వనరులున్న ఒడిశా ఇంకా ఎంతమాత్రం అట్లాగే ఉండటానికి వీల్లేదు. బొగ్గు, ఇనుప ఖనిజం, గ్రాఫైట్, బాక్సైట్, సున్నపురాయి, మైకా, వెదురు, కలప లాంటి ప్రాధాన్యం కలిగిన సహజవనరులెన్నో ఒడిశాలో ఉన్నాయి. వీటికిమించి అతి ముఖ్యమైన జల సంపద ఒడిశా ప్రత్యేకత. మహానది, బ్రాహ్మణి, వైతరణి నదులు, వాటి ఉపనదుల సముదాయం కటక్, పూరీ, బాలసోర్ జిల్లాల్లో 8 వేల చదరపు మైళ్ల మేర విస్తరించి ఉన్నాయి.

# ప్రజల గుండెల్లో డా.సినారె స్థానం పదిలం

### - వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ అక్కరమాని



విశాఖపట్నం : తెలుగు ప్రజల గుండెల్లో డా.సి. నారాయణ రెడ్డి సాహిత్యం చిరస్థాయిగా నిలిచి వుంటాయని వి.ఎం.ఆర్.డి.ఏ. చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల అన్నారు. సినీ గేయ రచయిత డా.సి.నారాయణ రెడ్డి 90వ జయంతి సందర్భంగా గురువారం ఉదయం ఆర్కే బీచ్ రోడులో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, ఆత్రేయ స్మారక కళా పీఠం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సభలో అక్కరమాని హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సినిమా పాటలు, గజల్స్, కవితలు, కావ్యాలు రచించిన గొప్ప సాహితీ వేత్త సినారె అని కొనియాడారు. ఆయన రాసిన విశ్వంభర కావ్యానికి ప్రతిష్టాత్మకమైన జ్ఞాన పీఠ అవార్డు దక్కించుకున్నారు చెప్పారు. ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో రచయితలు గంటి మురళీధర్, చెక్కా రమాదేవి, కళా సంఘాలు ప్రతినిధులు బొడ్డేటి జగత్ రావు, ఎం.వి.రాజశేఖర్, బొమ్మిడి సత్యనారాయణ, అంట్యాకుల సత్య మాధవి, డి.సుష్మ, బి.సునీతా రెడ్డి, బి.లక్ష్మి దేవి, ఉప్పిలి సీత సి.హెచ్.సంగీత రావు తదితరులు పాల్గొన్నారు.

తోలుత సినారె విగ్రహానికి అక్కరమాని పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# గీతం, ఎమ్ఎస్ఎమ్ఇ ఆధ్వర్యంలో బిజినెస్ ప్లాన్ పోటీ

విశాఖపట్నం : యువతలో నూతన వ్యాపార అలోచనలను ప్రొత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం సోషల్ ఇంక్యుబేషన్ మరియు ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ కేంద్రం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమల మంత్రిత్వశాఖ సంయుక్తంగా బిజినెస్ ప్లాన్ పోటీలను ఈ ఏడాది ఆగష్టులో నిర్వహించనున్నాయని కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎమ్.విజయభాస్కర్ తెలిపారు. నూతన ఉత్పాదనలు, సాంకేతిక ఆధారంగా నూతన ఆవిష్క రణలు, కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, డిజటల్ మార్కెటింగ్, గ్రామీణ ఆవిష్కరణలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అంశాలపై నూతన వ్యాపార అలోచనలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. పోటీలలో మొదటి బహుమతిగా ఐదువేల రుపాయలు, ద్వితీయ బహుమతిగా మూడు వేలు రుపాయలు తృతియ బహుమతిగా రెండువేల రూపాయలు అందిస్తామన్నారు. ఎంపికైన నూతన వ్యాపార ఆలోచనలకు సూక్ష్మ, చిన్న, మద్యతరహ పరిశ్రమల మంత్రిత్వశాఖ ద్వారా రూ. 15 లక్షల రూపాయల గ్రాంట్ ఇన్ ఎయిడ్ లభిస్తుందన్నారు. వాస్తవ ఉత్పాదన ప్రారంభం అయి స్టార్టప్ కంపెనీగా మారిన అనంతరం కోటి రూపాయల వరకు పెట్టుబడి ప్రోత్సాహం అందిస్తారని పేర్కొన్నారు. ఈ పోటీలలో ఎవరైన పాల్గొన వచ్చునని అయితే ఆగష్టు 18వ తేదీలోగా తమ పేర్లును నమోదు చేయించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు డాక్టర్ కె.నితిన్ సాయిని ఫోన్ నెంబర్లు 9030583456 లేదా 9042237316 లలో సంప్రదిం చాల్సిందిగా సూచించారు.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

### శ్రీ చైతన్య లో 'సురక్ష' - మొక్కలు నాటే కార్యక్రమం



విశాఖపట్నం : స్థానిక అశీల్ మెట్ట-3 సిబియెస్ఇ పాఠశాల నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా 'సురక్ష' అనే మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా మన పర్యావరణాన్ని సంరక్షించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి,పాఠశాల ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ ప్రథమ కర్తవ్యంగా భావించాలని, కాలుష్యం పెరగకుండా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విధిగా తమ ఇంట మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎమ్ ఎం.వి సురేష్,విశాఖ రీజినల్ ఇంచార్జ్ వై. ఆసి బాబు, జోనల్ కో ఆర్డినేటర్ ఎల్.రాజేష్, డీన్ రామారావు, సి&ఎమ్ ఇంచార్జ్ భూషణ్, ఉపాధ్యా యులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అటవీ ఉద్యోగులకు వాహనాల కొనుగోలుకు సీఎం అంగీకారం

అమరావతి: పులుల అభయారణ్యంలో సంరక్షణా చర్యలను పటిష్ఠంగా కొనసాగించాలని సీఎం జగన్ అటవీశాఖ అధికారులను ఆదేశించారు. టైగర్ రిజర్వు ప్రాంతాల్లో అధికారులు, ఉద్యోగులకు వాహనాల కొనుగోలుకు సీఎం అంగీకారం తెలిపారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రపంచ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 63 పులుల చిత్రాలతో రూపొందించిన పుస్తకాన్ని, పోస్టర్లను సీఎం జగన్ ఆవిష్కరించారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా పులుల సంఖ్య 47 నుంచి 63కి పెరిగిందని పీసీసీఎఫ్ ప్రదీప్ కుమార్ సీఎంకు వివరించారు. నల్లమల నుంచి శేషాచలం అటవీప్రాంతాల వరకు అవి ప్రయాణిస్తున్నట్టు వివరించారు. కడప, చిత్తూరు ప్రాంతాల్లో కూడా పులుల ఆనవాళ్లు కనిపిస్తున్నాయని సీఎంకు వివరించారు.

# అదుపు తప్పి కారు బోల్తా ...



కంచరపాలెం : విశాఖ ఐ .టి.ఐ కూడలి ఇండస్టీయల్ వద్ద అదుపు తప్పి కారు బోల్తా పడింది . ఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి . గురువారం ఇండస్టీయల్ రహదారి వద్ద తండ్రి , కుమారుడికి కారు డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్న క్రమంలో అదే సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తపించే క్రమంలో ఒక్క సారిగా కారు అదువు తప్పి సమీపంలో ఉన్న గెడ్డ లో బోల్తా పడింది . అయితే ప్రమాదంలో ఎవరికి ప్రాణహాణి లేకపోవటంతో అంత ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న కంచరపాలెం ట్రాఫిక్ పోలీసు లు పరిస్థితి సమీక్షించారు .

## వీధి కుక్క దాడిలో వృద్దునికి తీవ్ర గాయాలు ..



కంచరపాలెం : వీధి కుక్క దాడిలో వృద్దునికి తీవ్ర గాయాలైన ఘటన జీవీఎంసీ 53 వ వార్డు పరిది జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద చోటు చేసుకుంది .

జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద నివాసముంటున్న షేక్ .మస్తాన్ ( 65 ) గురువారం ఉదయం 7 గంటల సమయంలో జీవీఎంసీ మంచినీటి కొళాయి వద్ద నీళ్లు పడుతున్న క్రమంలో అదే సమయంలో అక్కడ సంచరిస్తున్న వీధి కుక్క ఒక్క సారిగా అతడిపై దాడి చేసింది . దింతో మస్తాన్ ముఖంపై తీవ్ర గాయాలు కావటంతో స్థానికులు చికిత్స నిమిత్తం అతడి కేజీ .హెచ్ కు తరలించారు .

గతంలో ఇదే ప్రాంతంలో వీధి కుక్క ల దాడిలో స్థానిక చిన్నారికి తీవ్ర గాయాలయ్యని స్థానికులు అంటున్నారు . రాత్రి సమయంలో సుమారు 10 కి పైగా కుక్కలు తమగ్రామంలో సంచారిస్తున్నాయని ఆ సమయంలో బయటకి రావడానికి బయాందోళన వ్యక్తం చేస్తున్నారు .

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటాం



గాజువాక: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఎట్టి పరిస్థితిలో జరగనివ్వమని విశాఖ పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గాజువాకలో తెలుగదేశం పార్టీ కార్యాలయం పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వాసితుల అన్యాయాల గురించి గురువారం ప్రెస్ మీట్ లో మాట్లాడటం జరిగింది. మనం అందరం కలిసికట్టుగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రయివేటీకరణను ఆపడానికి తెలుగుదేశం పార్టీ సహ్యా శక్తుల పోరాడుతామని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు ప్రసాదు శ్రీనివాస్ గంధం శ్రీనివాస్ అనంతలక్ష్మి వెల్లారా మోహన్ రావు పేంటి రాజు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వసిస్తేనే భగవద్దర్శనం

## సంకీర్తన

భగవంతుడు సాధు రక్షణార్థం, ధర్మ సంస్థాపనార్థం ఏ రూపంలోనైనా గోచరించగలడు. అదే భగవంతుని అవతార విశిష్టత. ఆయనను సంపూర్ణంగా విశ్వసించక పోతే బాధపడక తప్పదు. విశ్వసిస్తే ఆత్మగత సంబంధం ఏర్పడుతుంది. దేవుడి శక్తి మనలో నిండి ఉంటుంది. కనుక అప్పుడు ఎవరిలోనైనా దైవత్వం కనపడుతుంది. ఇలాంటి భావం అందరిలో ఏర్పడకపోవడానికి కారణం, దేవుడు లేడని కాదు మనకు దేవుడు కనపడాలన్న కోరిక బలంగా లేకపోవడం. కోరికలు మహారాజును కూడా కటిక పేదవాడిగా మార్చగలవు.

కనుక భక్తులు కోరికలకు దూరంగా భగవంతుడికి దగ్గరగా ఉండేం దుకు ప్రయత్నించాలి. మనకు అవసరమైనవన్నీ భగవంతుడే అడక్కుండా సమకూరుస్తాడు. మనం కోరుకున్న కోరికలలో ఏవైనా తీర లేదంటే అవి మనకు మేలు చేయనివని దేవునికి అనిపించి ఉండాలి.

అందుకే పరమాత్మ మనకు అనుగ్రహించలేదని తెలుసుకోవాలి. ఈనాడు భగవంతుని గురించి వినడానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. అయినా వారిలోని అశాంతిని పారదోలు కోలేకుండా వున్నారు. ఎన్నో ఉపదేశాలు వింటున్నారు. ఎన్నో సేవాకార్యక్రమాలు వ్యక్తిగతంగా, సామాజిక పరంగా చేస్తున్నారు. అయినా వారిలో శాంతి లేదు.

వినడమొక్కటే సరిపోదు. భక్తితో భగవంతుడిని సేవించినప్పుడే బ్రతుకు పునీతమవుతుంది. మనః పూర్వకంగా భగవంతుణ్ణి ధ్యానించే వారికి అసంతృప్తి అనేది వుండదు. తన గురించి మనకెంత తెలుసునని ఆయన ఆలోచించడు, ఆయన కోసం మనమెంత తపిస్తున్నామనేదే ఆయన వీక్షణ. దేవుడు మన భక్తి విషయంలో సదా మేల్కొనేట్టుగా మన పూజలు వుండాలి. అంతేగానీ ఉన్నాడో లేడోనని పది మందిని పోగేసి మీమాంసలు చేయవద్దు. సంశయాత్ము లకు భగవంతుడు సందేహాస్పదుడే! దైవ కార్యా లకు వచ్చే విఘ్నాలను దైవమే పోగొట్టాలి. తన శక్తి పైన గాక పరమాత్మ శక్తి పైన ఆధారపడి జీవించే వాడు భక్తుడు. మూడవ నేత్రం ముక్కంటికే గాదు, మనుష్యులందరికీ ఉంది. అదే జ్ఞాన నేత్రం. ఎవరికి జ్ఞాననేత్రం తెరుచు కుంటుందో వారు గర్వాన్ని దగ్ధం చెయ్యగలరు.

సర్వం జ్ఞాన ప్లవే నైవ వృజినం సంతరిష్యసి జ్ఞానమనే తెప్పచే పాపరాశిని దాటగలవని శ్రీకృష్ణుడు గీతలో బోధించాడు. భగవంతుని యందు సంపూర్ణ విశ్వాసం వుంచిన వాడికి జగమంతా వెలుగులే!



# ప్రభుత్వ అధికారులు ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న దృశ్యం

గొలుగొండ : ప్రభుత్వ అధికారులు ప్రజాసమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టడం జరిగింది. అనంతరం డిటికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొలుగొండ మండలం ఏజెన్సీ లక్ష్మీపురం గ్రామంలో గల బోయినవారిచెరువు సర్వే నంబరు 65లో పది ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉందని, ఈ చెరువుకు ఆనుకుని సర్వే నంబరు 67లో 33 సెంట్ల భూమిని దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఈవోగా పని చేస్తున్న పైల్ల శేఖర్ బాబు అనే వ్యక్తి కొనుగోలు చేసి ఉన్నాడన్నారు. అనంతరం ఈ వ్యక్తి ఈ స్థలంతో పాటు చెరువుకు సంబంధించిన స్థలం కూడా అమ్మి వేశారన్నారు. ఈ స్థలంలో రెస్టారెంట్ నిర్మించడం వలన గ్రామంలోని వర్షపు నీరు చెరువులోకి పోయె కాలువలు మూసుకు పోయిందని, దీని వలన ఆర్అండ్‌బి రోడ్డుపై వర్షపు నీరు చేరి రాకపోకలకు అంతరాయం కలుగు తుందన్నారు. దీనిపై సుమారు 3 నెలల క్రితం నర్సీపట్నం సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా వారి ఆదేశాలు అనుసరించి మండల రెవెన్యూ అధికారులు సర్వేయర్లు సర్వే చేసి రెండు ఎకరాల భూమి ఆక్రమణకు గురి అయినట్లు నిర్ధారించారన్నారు. ఈ ఆక్రమణలలో పైల్ల శేఖర్‌బాబు అమ్మిన స్థలం కూడా ఉందని, ఈ విషయమై స్థానిక తహశీల్దార్ సుమారు నెల రోజుల నుంచి కలిసి ఎన్నిసార్లు విన్నవించుకున్నా నేటి వరకు వారు ఏ విధమైన చర్యలు తీసుకోలే నందున తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం నాయకత్వంలో రైతులు నిరసన తెలియజేశామన్నారు. వెంటనే మండల తహశీల్దార్ చర్యలు తీసుకోవాలని లేనియెడల మరిన్ని ఉద్య మాలు, నిరాహార దీక్షలు చేపడతామని తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు మేకా సత్యనారాయణ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎల్.వి రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ, స్థానిక రైతులు గాడి మధుమోహన్, ముల్వల శ్రీరామ్మూర్తి, లవుడు ధనాజీ, చింతల నారాయణమూర్తి నాయుడు, కొరుప్రోలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌డిఏ మాస్టర్ ప్లాన్-2041 - రియల్ ఎస్టేట్ మాస్టర్ ప్లాన్



విశాఖపట్నం : మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ (విఎంఆర్‌డిఎ) రాబోయే 20ఏళ్ళకి అవసరమైన మాస్టర్ ప్లాన్ ముసాయిదాను విడుదల చేసింది. ఈ మాస్టర్ ప్లాన్- 2041 పూర్తిగా రియల్ ఎస్టేట్ కేంద్రంగా చేసుకొని రూపొందించ బడిరది. ఎద్దఎత్తున వ్యవసాయ భూములు వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్చబడతాయి. భూమిని పూర్తిగా వ్యాపార సరుకుగా మార్చడంతో పాటు పెద్ద ఎత్తున భూరేట్లు పెరిగి భారిగా స్పెక్యులేషన్స్ కుదారితీస్తాయి. మధ్యతరగతి, దిగువ తరగతికి గృహకల్పన ఎండమావిగా మారుతుంది. గ్రామీణప్రజలను పెద్ద ఎత్తున భూమినుండి వేరుచేసి పట్టణ వలసకూలీలుగా మారుస్తుంది. సిపిఐ(ఎం) గ్రేటర్ విశాఖ నగర కమిటీ విఎంఆర్‌డిఏ మాస్టర్ ప్లాన్-2041ను వ్యతిరేకిస్తున్నది. తక్షణమే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా, వికేంద్రీకరణ ధృక్కోణంలో స్థానికసంస్థలను, ప్రజలను, మేధావు లను, పౌర సంస్థలను భాగస్వాములను చేసి ప్రజల అభి వృద్దే లక్ష్యంగా మాస్టర్‌ప్లాన్ మూసాయిదాలో మార్పులో చేపట్టాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

# వార్డు మెంబర్‌ని కూడా గెలిపించుకోలేని బండారు.. జగన్ పై విమర్శలా...

## - పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి



పరవాడ : గ్రామంలో వార్డు మెంబర్‌గా గెలిపించుకోలేని మాజీమంత్రి బండారుకు ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డిని విమర్శించే అర్హత లేదు అని పెందుర్తిశాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ అన్నారు. గురువారము స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్లు సమావేశంలో అయన మాట్లడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఉరుకోం అని అన్నారు. మీ ఐదేళ్ళ పాలనలో కనీసం 50మంది కైనా ఇళ్ళుపట్టాలు ఇచ్చారాఅని ప్రశ్నించారు.కాని నీను ఎమ్మెల్యే అయినప్పటినుండి పెందుర్తి నియోజకవర్గలంలో ఇళ్ళుపట్టాలు,టిడ్కో ఇళ్ళు,బిఎల్ సిలు కలిపి మొత్తం మీద సుమారు 32వేలమందికి మంజూరుచేసామన్నారు. మాజీమంత్రి బండారు స్వగ్రహంలో వార్డుమెంబర్ ను కూడా స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించుకోలేని బండారుకు ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డిని విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. కరోనాతో రాష్ట్రం మొత్తం సతమతము అవుతుంటే మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,బండారు జూమీటింగ్ లు ద్వారాహల్ చల్ చేస్తున్నారు అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు లాగా దొంగహమీలు ఇవ్వలేదుఅన్నారు.ఇచ్చినమాట నెరవేర్చడములో జగన్ కు సాటిఎవ్వరు లేరుఅన్నారు. కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న సంక్షేమపథకాలు ఎక్కడఅపకుండా రాజకీయాలుకు అతీతింగా లబ్దిదారులు అందరికీ అందజేసిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కింది అన్నారు. టిడిపి అంటే తెలుగుదేశం పార్టి అనిపేరుపోయి తెలుగుదేశం డ్రామాపార్టిగా మారిందిఅన్నారు. ఇప్పటికైనా అహంకారభావంతో విమర్శించడము మానుకోవాలి అన్నారు.

మరలా మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తే చూస్తే సహించం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, వైసీపీ జెడ్పీటీసీ అభ్యర్ది పి.యస్.రాజు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కరామునాయుడు,మండల వ్యవసాయ కమిటి చైర్మన్ కోనరామారావు, పరవాడ వైస్ సర్పంచ్ బండారు రామారావు, వెన్నలపాలెం వైస్ సర్పంచ్ వెన్నల సన్యాశిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు18 నుంచి డిగ్రీ సెమిష్టర్ పరీక్షలు

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



ప్రిన్సిపాల్స్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల్లో డిగ్రీ సెమిష్టర్ పరీక్షలను ఆగష్టు 18వ తేదీ నుంచి నిర్వహించాలని వర్సిటీ అధికారులు నిర్ణయించారు. గురువారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వర్సిటీ అనుబంధంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఏయూ అకడమిక్ సెనెట్ మందిరంలో సమావేశమయ్యారు. పరీక్షల నిర్వహణపై ప్రిన్సిపాల్ ఆలోచనలను స్వీకరించారు. వారి అభ్యర్ధన మేరకు ఆగష్టు 5 నుంచి జరగాల్సిన మెదటి సెమిష్టర్ పరీక్షలను ఆగష్టు 18వ తేదీ నుంచి నిర్వహించాలని నిర్ణయించారు. అదే విధంగా రెండవ, నాల్గవ సెమిష్టర్ పరీక్షలను సెప్టెంబరు 2వ తేదీ నుంచి నిర్వహిస్తారు.

**సెప్టెంబరు 1 నుంచి తరగతులు...**

డిగ్రీ ప్రధమ సెమిష్టర్ పరీక్షలు ఆగష్టు 18న ప్రారంభమై నెలాఖరుకు ముగుస్తాయి. సెప్టెం బరు 1వ తేదీనుంచి రెండో సెమిష్టర్ తరగతులు ప్రారంభిం చాలని వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి ఆదేశించారు. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న ఆన్‌లైన్ తరగతుల నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిలబస్ పూర్తయిందని, ప్రస్తుతం రివిజన్ సైతం జరుపుతున్నామని ప్రిన్సిపాల్స్ వివరించారు.

**పదిరోజుల్లో ఫలితాలు...**

పరీక్షలు ముగిసిన తరువాత కేవలం 10 రోజుల్లో ఫలితాలు విడుదల చేయడానికి అధికారులు సమాయత్తమవుతున్నారు. దీనికి అనుగుణంగా ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. విద్యార్థులకు సత్వర ఫలితాలు అందించే దిశగా యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నట్లు వీసీ ప్రసాద రెడ్డి ప్రిన్సిపాల్స్‌కు వివరించారు. సమావేశంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, యూజీ పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీరపు ఇంటి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : 27వవార్డు పరిధిలో రామాలయం, దొండపర్తి ఏరియా లో శ్రీ సీరపుంతి అమ్మవారిని దర్శించుకున్న విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా 3వ దశలో ప్రజలు కరోనా భారినపడకుండా ఆయు రారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ఎక్కడ ప్రజలు ఎటు వెళ్లిన క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని సీరపు ఇంటి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకోటవటం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో... 27వవార్డ్ వైస్సార్సీపీ వార్డ్ ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వర రెడ్డి, సీరపువారి ఇంటి సభ్యులు,అమ్మాజీ, శ్యామ్ ప్రసాద్, కే.ఆర్.రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# కోరాడ లో వైద్య శిబిరం

## - 25 మందికి వైద్య పరీక్షలు



దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు కోరాడ గ్రామంలో దేవరాపల్లి పిహెచ్సి వైద్యాధికారి ఎస్. లలిత ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 25 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అందులో 12 మందికి రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువ మందికి జ్వరం దగ్గు జలుబు ఉందన్నారు. ఈ సీజన్లో కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. ప్రతి ఒక్కరూ కరోనా నియమ నిబంధనలు పాటించాలన్నారు. మాస్కు తప్పని సరిగా ధరించాలని, శానిటేజర్ తో చేతులు శుభ్రం చేసుకోవాలి అన్నారు. ప్రతి ఒక్కరూ కరోనా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలి అన్నారు. ఎవరికి అనారోగ్యం వచ్చినా మీకు దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందికి సూచనలు సలహాలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరమైతే మీకు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యాధికారి చే తనిఖీ చేయించుకుని మందులు వాడాలి అన్నారు. కరోనా థర్డ్ వేవ్ వచ్చే ప్రమాదం ఉందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సిహెచ్ కృష్ణ, ఏఎన్ఎం భీమాలమ్మ, ఆశా వర్కర్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

# సంయుక్త కలెక్టర్ పి.అరుణ్ బాబు అధ్యక్షతన

# వైద్య ఆరోగ్య శాఖ జిల్లా స్థాయి సమావేశము



విశాఖపట్నం : విశాఖజిల్లా కలెక్టర్ వారి సమావేశ మందిరములో సంయుక్త కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఐ.ఏ.ఎస్. వారి అధ్యక్షతన గర్భస్థ పిండపరీక్షా ప్రక్రియ నియంత్రణ (లింగ నిర్ధారణ నిషిద్దము) చట్టము 1994 మరియు నిబంధనలు 1996 చట్టము అమలు మరియు జిల్లాలో దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ కేంద్రములకు అనుమతులు మంజూరు చేయుట కొరకు వైద్య ఆరోగ్య శాఖ జిల్లా స్థాయి సమావేశము నిర్వహించినారు.

ఈ సమావేశములో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కె.కె.వి బులి కృష్ణ, జిల్లా లో స్త్రీ నిష్పత్తి తక్కువ గల ప్రాంతాలలో చైతన్య కార్యక్రమములు నిర్వహించ వలసిందిగా కోరియున్నారు. దరఖాస్తు చేసుకున్న 73 కేంద్రము లకు అనుమతులు మంజూరు చేసినారు. ఈ సమావేశమునకు డా.పి.ఎస్.సూర్యనారాయణ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, విశాఖపట్నం, కె.కె.వి.బులి కృష్ణ, ఎస్పి పట్టణ, ఎస్పి గ్రామీణ అధికారులు మరియు ఎల్.వి.రమణి, ఎన్.జి.ఒ., గాయత్రి వెల్ఫేర్ మరియు కల్చరల్ యూత్ అకాడమీ, విశాఖపట్నం హాజరైనారు.

# గ్రామ సేవకుడు కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ


నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొయ్యూరు : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు కొయ్యూరు మండలం అడాకుల గ్రామంలో గ్రామ సేవకుడు జయతి నాగరాజు మరణించినందున ఆయన పెద్దకర్మ కార్యక్రమానికి కెసిఎన్ ట్రస్ట్ తరపున 50 కేజీల బియ్యం, 20 కేజీల కూరగాయలు, కందిపప్పు, పెసరపప్పు, నూనె ఆ నిరుపేద కుటుంబానికి కొయ్యూరు మండలం సీనియర్ నాయకులు అప్పన వెంకటరమణ చేతుల మీదుగా అందించారు. ఆ కుటుంబానికి భవిష్యత్తులో ఎటువంటి ఆపద వచ్చిన ట్రస్టు తరుపున సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇవ్వడం జరిగిం. కొద్ది మొత్తంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పిఎసిఎస్ చైర్మన్ అప్పన గజ్జయ్యదొర, కొయ్యూరు మండలం సీనియర్ నాయకులు అప్పన వెంకటరమణ, గాడి అచ్చిరాజు, మాజీ వైస్ సర్పంచ్ విప్పల నాగన్న దొర, నారాయణమూర్తి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం



దేవరాపల్లి : మండలంలోని తెనుగుబూడి గ్రామంలో కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన యువకుడు మృతి చెందడం పట్ల మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు విచారం వ్యక్తం చేశారు. గూడుపు అప్పారావు, కృష్ణవేణి దంపతుల కుమారుడు తేజ 24 ఏళ్ల వయసులో కేన్సర్ తో బాధపడుతూ ఇటీవల చనిపోయారు. పైలా ప్రసాదరావు వారి కుటుంబానికి సాయంగా రూ.5 వేలు, పైలా యువసేన ప్రతినిధులు రూ.5 వేలు సమకూర్చి మొత్తం రూ.10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబానికి గురువారం అందజేశారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడానికి గ్రామమంతా అండగా నిలవాలని ఆయన కోరారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి పైలా యువసేన ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గట్రెడ్డి కొండలరావు, విస్సారపు వెంకటేష్, కాటిపాము అర్జున రావు, కాటిపాము రమేష్ , లెక్కల సత్తిబాబు,తెనుగుబూడి యూత్ తదితరులు పాల్గొన్నారు.

# దిశ యాప్ మీద అవగాహన సదస్సు



భీమునిపట్నం : భీమిలి మండలం తాటితూరు గ్రామంలో భీమిలి సిఐ జి.వి.రమణ ఆధ్వర్యంలో దిశ ఆప్ మీద అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు విద్యార్థిని లకు ఈ యాప్ పూర్తి రక్షణ కల్పిస్తుందని అన్నారు. మహిళల పై జరుగు తున్న దాడులు రక్షణ కల్పించడం కోసం ఈ యాప్ నీ రూపొం దించడం జరిగిందని వారికి ఇబ్బంది వారికి ఇబ్బంది కలిగే సమయం లో ఈ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వ వచ్చని అన్నారు. సమాచారం అందుకున్న కొద్ది నిమిషాలకే వారుండే ప్రదేశానికి చేరుకొని వారిని అదుకోవడంతో పాటు నిందితులను అరెస్ట్ చెయ్యటం జరుగుతుందని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు తప్పనిసరిగా దిశా యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ. ప్రసాద్ గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.

## వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రావుకు ఘన సన్మానం

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు ఎం జగదీశ్వర్ రావు జన్మదినం పురస్క రించుకొని బీవీకే కాలేజ్ దగ్గర గల గ్రంథా లయం ముఖ్యఅతిథిగా నగర మేయర్ వెంకట హరి కుమార్ అధ్యక్షతన ఘన సన్మానం చేయడం జరిగింది.జగదీశ్వర్ రావు 75 వ సంవత్సరం జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జగదీశ్వర రావు సుమారు నలభై సంవత్సరాల నుంచి బీసీల ఐక్యత కొరకు ఎన్నో సంఘాల్లో పని చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో...

సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ కొయ్య రామకృష్ణ అంగడి రమణ మోహన్ పోలవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరి నారుములను సందర్శించిన శాస్త్రవేత్తలు



వరి నారుమడులను పరిశీలిస్తున్న దృశ్యం

మాకవరపాలెం : ఆర్ఎఆర్ఎస్ అనకాపల్లి నుంచి శాస్త్రవేత్తలు, డిఆర్‌సి ఎడిఎ కె.శ్రీనివాస రావులు గురువారం మాకవరపాలెం మండలం లోని కొండలఅగ్రహారం, గిడుతూరు గ్రామాలను సందర్శించారు. ముఖ్యంగా వరినారుమడులు, చెరకు తోటలపై వచ్చిన చీడి, పీడలను పరిశీలించారు. వాటికి తగిన నివారణా చర్యలు రైతులకు తెలియజేశారు. వరి నారుమడులలో పాము పొడతెగులు ఉన్నట్లు గుర్తించారు. దాని నివారణకు గాను హెక్సాకోనజోల్ 2ఎంఎల్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కెవి.రమణమూర్తి, డాక్టర్ చారుమతి, డాక్టర్ పి.కిశోర్‌వర్మ, డిఆర్‌సి, ఏడిఎ, ఎఇఒలు, విఎఎలు పాల్గొన్నారు.

# ప్రాణ రక్షణకు - హెల్మెట్ ధరించండి



అచ్యుతాపురం : ప్రాణ రక్షణకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని యల మంచిలి సీఐ నారాయణరావు, ఎస్ఐ ఉపేంద్ర అన్నారు. గురువారం మండల కేంద్రమైన అచ్యుతాపురం లో సీఐ, ఎస్ఐ పోలీసు సిబ్బందితో కలిసి హెల్మట్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉపేంద్ర మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో ఐఎస్ఐ హెల్మట్ లను ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అలాగే ఇతరులకు తెలియ జేయాల్సిన బాధ్యత ఉందన్నారు.

### యువతకు నిదర్శనము గోపి

# ఘనంగా గొర్లి గోపి జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ హాజరు



పరవాడ : గొర్లివానిపాలెం పంచాయతీ వైస్సార్సీపీ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ గొర్లి గోపి జన్మదిన వేడుకలు గురువారము అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకుముఖ్య అతిధిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ హాజరై అయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు.గొర్లి గోపి యువతకు నిదర్శినమనీ అన్నారు. ఆయన ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరుపుకోవాలి అని అకాక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ మండల వైస్సార్సీపీ జడ్పీటీసీ అభ్యర్థి పి.ఎస్.రాజు, పరవాడ మాజీసర్పంచ్ చుక్క రాము నాయుడు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వెన్నెలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు, గొర్లివాని పాలెం ఉప సర్పంచ్ గొర్లి రామారావు,గొర్లి శ్రీనివాసరావు, పొలిరెడ్డి అప్పారావు,పైలా అప్పారావు, రొంగలి నాయుడు, పొలిరెడ్డి వెంకటరావు, గొర్లివాని పాలెం పంచాయితీ సెక్రటరీలు మరియు సచి వాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ వాలంట్రీస్, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సింహాద్రినాధుని కి రూ.1,00,116 విరాళం



సింహాచలం: విశాఖపట్నం బాపూజీనగర్ కు చెందిన దాసరి పృధ్వీ రెడ్డి శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి నిత్య అన్నదాన పథకానికి లక్షా నూట పదహారు రూపాయలు (1,00,116) విరాళమిచ్చారు. ఆ మొత్తాన్ని చెక్ రూపంలో అందించారు . తన జన్మదినోత్సవమైన మే 20న స్వామివారి సన్నిధిలో అన్నదానం చేయాలని కోరారు. వారికి టెంపుల్ ప్రొటోకాల్ ప్రకారం... స్వామివారి దర్శన భాగ్యం, వేద ఆశీర్వాదం కల్పించారు.

టెంపుల్ ఏఈఓ ప్రసాదాన్ని అందించారు. వారి కుటుంబాన్ని శ్రీవరాహలక్ష్మీ నరసింహ స్వామి చల్లగా చూడాలని... అర్చక స్వాములు ఆశీర్వదించారు.

# రాజమండ్రిలో నీట్ పరిక్షాకేంద్రం ఏర్పాటు చేయాలి

కాకినాడ : తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల్లోని విద్యార్థుల సౌకర్యార్థం నీట్ పరిక్షాకేంద్రం ఏర్పాటు చేయాలని అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ,రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, కాకినాడ మరియు రాజమండ్రీ ఎంపీలు వంగా గీతా,మార్గాని భరత్ కోరారు.ఈమేరకు ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు మన్ సుఖ్ మాండవియాని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. త్వరలో జరగనున్న నీట్ పరీక్షకు 13 వేల మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు.

# వచ్చే నెల నుంచి బయోమెట్రిక్ హాజరుతో జీతాలు

## మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ

మాకవరపాలెం : సచివాలయాల్లో పని చేసే ఉద్యోగులు, వాలంటీర్లకు బయోమెట్రిక్ హాజరు నమోదు ప్రకారమే వచ్చే నెల నుంచి జీతాలు చెల్లించనున్నట్లు మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సచివాలయాల్లో రెవెన్యూకు చెందిన సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. ఇకపై సకాలంలో సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

# బావి పరిశీలన



బోరు బావిని పరిశీలిస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ పరిధిలో సాకులపాలెంలో సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ పాడైన బోరు బావిని పరిశీలించారు. వీటిన్ని మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకువస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంజాయి, సామాజిక సేవకర్త సాగిన సంజీవ్ పాల్గొన్నారు.

# మద్యపానం నిషేధించాలి

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం : ఎన్నికల హామీల్లో ఇచ్చిన మద్యపానం నిషేధ హామీ ఏమైందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్యపానం నిషేధం చేసి అక్కాచెల్లెళ్ల రుణం తీసుకుంటామన్న ముఖ్యమంత్రి హామీ ఏమైందని అన్నారు. మద్యపానం నిషేధం హామీ ఎక్కడుందో గాని విచ్చలవిడిగా ఎవరికి తెలియని కొత్త బ్రాండ్లతో జనాలను కిక్కిస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా మద్యం ఏరులై పారు తుందని, ఇదేనా మద్య పానం నిషేధానికి అర్థం అని అన్నారు. విదేశీ మద్యాన్ని రప్పిం చడం కోసం దేశీయ నిల్వలకు స్వస్తి పలికారని అన్నారు. మద్యం అమ్మగా వచ్చిన సొమ్ములతోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తున్నట్లు ఉందని, అందుకే అక్కా చెల్లెళ్లకు ఇచ్చిన మద్యపాన నిషేధ హామీని తుంగలో తొక్కారని అన్నారు. ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం మద్యపానం నిషేధించాలని గంటా నూక రాజు అన్నారు.

# 1000 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



గొలుగొండ : గొలుగొండ గ్రామ శివారులో 100 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసినట్లు గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు తెలిపారు. అలాగే సారా వంటకానికి ఉపయోగించే సామగ్రిని స్వాదీనం చేసుకున్నామన్నారు.

# నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

## పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి



పరవాడ : పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ జలరిపేట గ్రామంలో నూతనంగా ఎన్టీపిసి సి.ఎస్.ఆర్ నిధులు తో సుమారు 14.30 లక్షల తో నిర్మించిన పి.డబ్ల్యు స్కీం (రక్షిత మంచి నీటి పథకం) ని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతులు మీదగా ప్రారంబించారు. తదనాంతరం ముత్యాలమ్మ పాలెం పంచాయతీ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో జరుగుతున్న నాడు-నేడు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ యొక్క సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో ఉన్న ఈ ప్రాథమిక పాఠశాల కు సుమారు 20 లక్షల రూపాయల తో నాడు-నేడు అభివృద్ధి పనులు చేయించడం జరిగింది అని తెలిపారు., పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే వైస్సార్ ప్రభుత్వ లక్ష్యమని పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ అన్నారు.అన్ని వసతులతో కార్పొరేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది కార్పొరేట్ విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. త్వరితగతిన నాడు-నేడు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు, పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఆత్యదిక ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. పాఠశాలలో తరగతి గదులు, మరుగు దొడ్లు, పాఠశాల ఆవరణ పరిశీలించి, ఇంత చక్కగా రూపొందించిన కాంట్రాక్టర్ ని అభినందిస్తున్నను అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీపిసీ జీఎమ్ గిరీష్ చంద్ర చౌక్స్, రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పి.ఎస్ రాజు , జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, అర్ ఇసియస్ మాజీ చైర్మన్ చల్ల కనకరావు, ఎన్టీపిసి డిజిఎమ్ హెచ్.అర్.శ్యామ్ కుమార్ దగాని, సియస్ అర్‌హెచ్అర్ ప్రకాష్, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్ష్మి సీతారామయ్య, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ - గొర్లి అమ్మలు గోపి, తిక్కవాన్నిపాలెం సర్పంచ్ చేపల మసేను, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, మండల పార్టీ అధ్యక్షులు బొంది అచ్చిబాబు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, పేద మూషిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, పి. బోనంగి సర్పంచ్ బండారు రాజశేఖర్ కల్పన, ఎంపీటీసీ అభ్యర్థులు-బంధం నగేష్, నందవరపు శ్రీను, బూస అప్పలరాజు, అర్జిల్లి దేవి రవి, బండారు కృష్ణబాబు, తిక్కడ సత్యనారాయణ, పిఎసియస్ అధ్యక్షులు బురద రాజు, పరవాడ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు,కుంద్రపు తాతజీ, బొద్దపు చిన్నారవు, యలమర్తి బుజ్జి, ప్రభుత్వ అధికారులు పరవాడ ఎమ్ పిడిఒ హేమ సుందరరావు, పరవాడ ఇఒఅర్ డి పద్మజ, ఎమ్ ఇఒ సునీత, అర్ డబ్లూయస్ ఏఇ షణ్ముఖ, పిఅర్ ఎఇగండి రామారావు, ఎపిఒ భాగ్యలత, వాలంటీర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# 6 విడతల కరువు భత్యం ఏది, పి.ఆర్.సి అమలు, సీపీఏస్ రద్దు ఎప్పుడు..?

## ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో.. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న కరువు భత్యం సి పి ఎస్ రద్దు పిఆర్సి అమలు తదితర సమస్యల పరిష్కారం కొరకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా అందోళనకు పిలుపుఇచ్చింది. అందులో భాగంగా గురువారం రాష్ట్రంలోని అన్ని తాలూకా కేంద్రాలలో ధర్నా నిర్వహించారు. నర్సీపట్నంలో 150 మంది తో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ ధర్నాలో నర్సీపట్నం, రోలుగుంట, మాకవరపాలెం, కోటఉరేట్ల, నాతవరం, గోలుగొండ, కొయ్యురు మండలాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అశోక్ సామ్రాట్, రాఘవ నాయుడు, ఎన్.ఎస్.ర్ మూర్తి, సత్య రావు, పడాల అప్పారావు, అర్. ప్రకాశం రావు, కుంద్రాపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ పడాల అప్పరావు, రాష్ట్ర కౌన్సిల్లోర్ కుంద్రాపు సత్యనారాయణ శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధి అర్. ప్రకాశరావు మాట్లాడుతూ" ముఖ్యమంత్రి పాదయాత్ర లో సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని మాట ఇచ్చి నేటికి 2 సంవత్సరాలు దాటిపోయిందన్నారు. కానీ నేటికీ రద్దు చేయలేదని అన్నారు.6 విడతల కరువుభత్యం, పేరివిజన్ అమలుకు నోచుకోలేదు అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే సమస్యలు పరిష్కరించాలని" డిమాండ్ చేసారు.



# ఈనెల 31నుండి ఆగస్ట్ నాలుగు వరకు డైట్‌సెట్-2020 రెండవ కౌన్సిలింగ్

భీమునిపట్నం : డైట్ సెట్ 2020 ఫేస్ ఒకటి కౌన్సిలింగ్ లో వేరు వేరు కళాశాల లో చేరిన వారు మరలా ఇతర కళాశాలకు మారడం కోసం మరల కౌన్సిలింగ్ జరుగుతుందని స్థానిక జిల్లా విద్యా శిక్షణా సంస్థ ప్రినిపాల్ ఎం.జ్యోతి కుమారి తెలియజేశారు.

కౌన్సిలింగ్ కి అర్హత కలిగిన వారి ఫోన్ కు మెసేజ్ వస్తుందని మెసేజ్ వచ్చిన అభ్యర్థులు ఈనెల 31నుండి ఆగస్ట్ నాలుగు వరకు వెబ్ ఆప్షన్ లో నమోదు చేసుకొనవలేనని. ఈ అభ్యర్థులకు ఆగస్ట్ 5 నుండి 9 వరకు సీట్ల అలాట్ మెంట్ జరుగుతాదని ఆగస్ట్ 9 న అలాట్ మెంట్ లెటర్ డౌన్ లోడ్ చేసుకొని 10వ తేదీన నుండి అయా జిల్లాలో గల జిల్లా విద్యా శిక్షణా సంస్థ లలో వెరిఫికేషన్ కి వెళ్ళాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# బాక్సైట్ దిగుమతి అత్యధిక ఇనుప ఖనిజ లోడింగ్ ద్వారా రెండు రికార్డులు సృష్టించిన గంగవరం పోర్ట్

గాజువాక : దేశంలో లోతైన అత్యాధునికమైన నౌకాశ్రయాలలో ఒకటిగా ఖ్యాతి గడించిన గంగవరం పోర్ట్ నేడు మరో చారిత్రాత్మక మైలురాయిని జాతీయ రికార్డు సృష్టించడం ద్వారా చేరుకుంది. కేవలం 24 గంటలలో 1,25,380 టన్నుల బాక్సైట్ ను మెకానికల్ అన్లోడింగ్ సిస్టమ్ వినియోగించి దిగుమతి చేశారు. మెసేర్స్ వేదాంత లిమిటెడ్ కోసం ఎం.వీ బెర్ట్ అపో 1,65,598 టన్నుల బాక్సైట్ ను తీసుకుని జీపీఎల్ వద్ద లంగరు వేసింది. భారతదేశంలో మాత్రమే కాదు బహుశా ప్రపంచంలోనే అత్యంత వేగంగా బాక్సైట్ ఖనిజాన్ని ఓ నౌక నుంచి ఇంత పెద్ద మొత్తంలో అతి తక్కువ సమయంలో దిగుమతి చేయడం ఇదే తొలిసారి. వేదాంత లిమిటెడ్ తమ కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటుగా పోర్ట్ మేనేజ్ మెంట్, సిబ్బందిని బాక్సైట్ దిగుమతి పరంగా సాధించిన మైలురాయి పట్ల ప్రశంసించింది. ఈ నౌకాశ్రయం మరో రికార్డును ఇనుము ముడి ఖనిజ ఎగుమతి పరంగానూ సాధించింది. తమ లోడింగ్ విధానం మార్చడం ద్వారా ఈ రికార్డును నమోదు చేసింది. ఈ బృందం, ఐరన్ ఓర్ ఫైన్స్ యొక్క డిఫికల్ట్ గ్రేడ్ ను అత్యధిక లోడింగ్ పరంగా రికార్డు సాధించింది.

ఎంవీ నైట్ స్కై నౌక, జీపీఎల్ వద్ద ఎంహెచ్ సీ వినియోగించి (మెకానికల్ షిప్ లోడర్ ఏకకాలంలో వినియోగించారు) లంగరు వేసింది. ఈ నౌక జూలై 27,2021 తేదీ ఉదయం 9.40 గంటలకు చేరగా, లోడింగ్ కార్యక్రమాన్ని జూలై 27,2021 వ తేదీ మధ్యాహ్నం 2.05 గంటలకు మాన్యువల్ ఎంహెచ్ సీ విధానంతో పాటుగా మెకానికల్ త్రూ షిప్ లోడర్ విధానలో లోడ్ చేయడం ఆరంభించి, తమ లక్ష్యం చేరుకోవడంలో వినియోగదారులకు సహాయపడ్డారు. ఈ సందర్భంగా గంగవరం పోర్ట్ మేనేజ్ మెంట్ మాట్లాడుతూ "మా బృందం సాధించిన ఈ రెండు రికార్డుల పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. రికార్డు సమయంలో దిగుమతి చేయడం, మా అత్యున్నత నౌకాశ్రయ మౌలిక వసతులు, నిర్వహణ సామర్థ్యం పునరుద్ఘాటిస్తుంది. భారతీయ దిగుమతి దారులకు గణనీయంగా ఆర్థిక ప్రయోజనాలను గంగవరం పోర్ట్ అందిస్తుంది. తగ్గించిన సముద్ర రవాణా చార్జీలు, అత్యున్నతమైన, ప్రభావవంతమైన కార్యకలాపాలు, అత్యాధునిక మెటీరియల్ నిర్వహణ మరియు తరలింపు వ్యవస్థ, అన్ని రకాల కార్గోలనూ నిల్వచేసేందుకు అనువుగా విస్తృత స్థాయి నిల్వ సామర్థ్యం, విస్తృత శ్రేణి అనుబంధ సదుపాయాలు, వేగవంతమైన ఎరౌండ్ సమయం మరియు డెలివరీల ద్వారా ఈ ప్రయోజనాలను అందిస్తుంది. గంగవరం పోర్ట్ వద్ద అత్యాధునిక డీప్ వాటర్ మౌలిక వసతులు అందిస్తున్న వాణిజ్య ప్రయోజనాలు చూడటం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము" అని అన్నారు. గతంలో గంగవరం పోర్ట్ ఈ తరహాలో పలు నిర్వహణ మైలురాళ్లను చేరుకుంది, నేడు క్యాప్ సైజ్ వెస్సల్ హ్యాండ్లింగ్ ను భారతీయ నౌకాశ్రయాలలో చేయడం ద్వారా ఆర్థికాంశాలను పునర్నిర్వచించింది. గత

సంవత్సర కాల కార్యకలాపాల ద్వారా గంగవరం పోర్ట్ లిమిటెడ్ (జీపీఎల్) పలు వెస్సల్స్ ను విస్తృత శ్రేణి కార్గో ద్వారా నిర్వహించింది. ఈ సరుకులో కోకింగ్/నాన్ కోకింగ్ బొగ్గు, ఇనుప ముడి ఖనిజం, ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తులు, ప్రాజెక్ట్ కార్గ్, పారిశ్రామిక ముడి పదార్థాలు అయినటువంటి అల్యూమినియ, బాక్సైట్ మొదలైనవి ఉన్నాయని గంగవరం పోర్టు యాజమాన్యం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.



**గంగవరం పోర్ట్ గురించి** : ఆంధ్రప్రదేశ్ లోని పారిశ్రామిక నగరం విశాఖపట్నంలో ఉన్నటువంటి, భారతదేశంలో అత్యంత లోతైన , అత్యాధునిక నౌకాశ్రయం గంగవరం పోర్ట్. అన్ని వాతావరణాలు, బహుళ ప్రయోజనాలకు తగినట్లుగా గంగవరం పోర్ట్ ను అభివృద్ధి చేయడం జరిగింది. ఇక్కడ నీటి లోతు 21 మీటర్లుగా ఉంటుంది. ఇది అతి లోతుగా ఈ నౌకాశ్రయాన్ని మార్చడంతో పాటుగా పూర్తి పరిమాణం కలిగిన సూపర్ క్యాప్ సైజ్ వెస్సను సైతం నిర్వహించగలిగిన రీతిలో తీర్చిదిద్దింది. మారుమూల ప్రాంతాలకు గేట్వే నౌకాశ్రయంగా గంగవరం పోర్ట్ మారింది. భారతదేశపు తూర్పు, పడమర, దక్షిణ, మధ్య ప్రాంతాలలోని ఎనిమిది రాష్ట్రాలకు తగిన సేవలను ఈ నౌకాశ్రయం అందిస్తుంది. సమర్థవంతంగా భారీ వెస్సను నిర్వహించే దీని సామర్థ్యం కారణంగా వాణిజ్య సంస్థలు మరియు నౌకాశ్రయ వినియోగదారులకు గణనీయంగా ఆదా చేస్తుంది. గంగవరం పోర్ట్ ఇప్పుడు సమర్థవంతమైన కార్గో హ్యాండ్లింగ్ సేవలను వైవిధ్యమైన బల్క్, బ్రేక్ బల్క్ కార్గో గ్రూప్స్ కు నిర్వహిస్తుంది. నౌకాశ్రయంతో పాటుగా సంబంధిత సదుపాయాలు మెటీరియల్ హ్యాండ్లింగ్ వ్యవస్థలు ఆసియాలో అత్యాధునికమైనవి, కాలుష్య నియంత్రణ భద్రత, పరంగా అత్యున్నత ప్రమాణాలను అందుకున్నవి.

# వైభవంగా శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారికి గరుడసేవ



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారికి గరుడ వాహన సేవ బుధవారం నాడు వైదికులు వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామి వారిని గరుడు వాహనంపై అశీనులు గావించి ప్రత్యేక పూజలు జరిపి వాహనం పై ఊరేగించారు. సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా వైధికులు మాట్లాడుతూ గరుడసేవ చేయించుకున్న భక్తులకు దోషాలు తొలగిపోయి ఆయురారోగ్యాలతో చల్లగా ఉండేలా స్వామి వారు దీవిస్తారు అని తెలిపారు. ఈ సేవలో 516 రూపాయలు చెల్లించి ఇందులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొనవచ్చని ఆ న్ లైన్లో సేవను చేయించుకున్న భక్తులకు లైవ్ లింక్ పంపించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సేవలో సినీ నటి రచన కుటుంబ సమేతముగా పాల్గొని తరించారు.

# నగర మేయర్ ఆధ్వర్యంలో ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి కార్పొరేటర్ల మద్దతు



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో ఆగస్టు 2వ తేదీన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జీవీఎంసీ కార్పొరేటర్లు అందరూ జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ బొమ్మ వద్ద నిరసన తెలుపుతారని నగర మేయర్ తెలిపారు. జివిఎంసి ప్రధాన కార్యాలయం మేయర్ ఛాంబర్లో అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి అన్ని పార్టీల కార్పొరేటర్లు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా మద్దతు తెలుపుతామన్నారు. ఆగస్టు 2, 3వ తేదీల లో ఉక్కు కర్మాగారం కార్మికులు ఢిల్లీలో పార్లమెంటు వద్ద నిరసన తెలుపుతున్న సందర్భంగా వారికి మద్దతుగా నగరంలో కార్పొరేటర్లు సంఘీభావం తెలుపుతూ ధర్నా చేస్తారని మేయర్ తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు కౌన్సిల్ ఏర్పడిన మొదటి రోజే వ్యతిరేక తీర్మానం చేసి పంపామని, అయినా కేంద్ర ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని, ఎంతోమంది ప్రాణ త్యాగం చేసి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సాధించారని, ఈ రోజు కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రైవేటీకరణ చేయడం చాలా బాధగా ఉందని మేయర్ తెలిపారు.

# గో హత్యపై గవర్నర్, ముఖ్యమంత్రిలకు ఫిర్యాదు

**- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరిన పీతల మూర్తి యాదవ్**



విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయం లోకి ప్రవేశించిన ఆవును నిర్బంధించి అంతం చేసిన విశ్వవిద్యాలయ ప్రత్యేక భద్రతా అధికారి ఖాన్ బృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ ,ముఖ్యమంత్రి వై .ఎస్. జగన్ లకు జనసేన పక్ష నేత పీతల మూర్తి యాదవ్ ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసు ఫిర్యాదు, పేపర్ క్లిప్పింగ్స్,సీసీ కెమెరాల వీడియో లను జత చేసి ఆధారాలను సమర్పించారు. ఫిర్యాదు సారాంశం ఇలా వుంది. "విశాఖపట్నం లోని ఆంధ్రా విశ్వవిద్యాలయం సమీపంలో

చిన్న వాల్తేర్ నేతాజీ విధిలో నివసించే నొడగలు వెంకట్రావు పశుపోషణ ఆధారంగా జీవిస్తున్నారని , తనకున్న రెండు ఆవులలో ఒకటి ఈ ఏడాది జులై 22వ తేదీ ఉదయం ఆరున్నర గంటల సమయంలో పొరపాటున ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలోకి వెళ్ళిందని తెలిపారు. ఇలా పొరపాటున విశ్వవిద్యాలయ ప్రాంగణం లోకి ప్రవేశించిన వాటిని అక్కడి ప్రత్యేక భద్రతా అధికారి ఖాన్ నేతృత్వంలోని బృందం ఆవును నిర్బంధించి సమాచారం అందించారు. పొరపాటున వచ్చింది వదలమని సదరు వెంకట్రావు విజ్ఞప్తి చేసినప్పటికీ వారు అంగీకరించలేదని పైగా పదివేల రూపాయలు లంచం ఇస్తేనే అవును విడిచి పెడతామని ఖాన్ చెప్పారని ఆరోపించారు . తానూ పేదవాడినని బ్రతిమాలాడటంతో వెయ్యి రూపాయల డీడీ కట్టి అవును తీసుకెళ్ళమని చెప్పడంతో స్టేట్ బ్యాంకు లో రిజిస్ట్రార్ పేరిట డి డీ తీసి దానిని సంబంధిత అధికారులకు వెంకట్రావు అందజేసినప్పటికీ అవును విడిచి పెట్టలేదని వివరించారు. " రాత్రి 10 గంటల సమయంలో విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘం నేత ద్వారా ఆవు చనిపోయినట్టు వెంకట్రావు కు కబురు పెట్టారు. అప్పుడు చేసేదేమీ లేక మరుసటి రోజు ఉదయం వెళ్లగా అక్కడ చనిపోయిన ఆవు కనిపించలేదు . విశ్వవిద్యాలయ ప్రాంగణం అంతా వెతగ్గా వై.వి.యస్ మూర్తి ఆడిటోరియం దగ్గర సెల్ టవర్ సమీపంలో దానికి ఖననం చేసినట్టు తెలిసింది" అని ఆ లేఖలో పేర్కొన్నారు. . దీనిపై విచారణ జరిపి గో రక్షణ చట్టల ప్రకారం చర్యలు తీసుకోవాలని గవర్నర్ ,ముఖ్యమంత్రిలను కోరారు. ఆవును హతమార్చాడం, చెప్పకుండా రహస్యం గా ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఖననం చేయడం నేరాలుగా పరిగణించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటన పట్ల విశ్వవిద్యాలయం అధికారులు స్పందన కూడా నిరాశాజనకంగా వుందని,. సంఘటన కు బాధ్యుడైన రిటైర్డ్ పోలీసు అధికారి ఖాన్ నిబంధనలకు విరుద్ధంగా దొడ్డిదారిన విశ్వ విద్యాలయం లోకి ప్రవేశించారని ఆరోపించారు. ఈ గోమాత హతం సంఘటన తోపాటు ఇందుకు కారకుడైన ఖాన్ అక్రమ నియామకం పై విచారణకు ఆదేశించి చట్టపరమైన చర్యలకు అవకాశం కల్పించాలని వారిరువురికీ విజ్ఞప్తి చేశారు.

# దేవిశ్రీ పాటలు సమాజాన్ని జాగృతం చేస్తాయి

**- ప్రజా గాయకుడు దేవిశ్రీ కి డాక్టర్ వైయస్ఆర్ సాఫల్య పురస్కారం ఇవ్వడం అభినందనీయం**

**- ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్**



విశాఖపట్నం : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాలలో నిష్ణాతులైన టువంటి ప్రముఖులకు డాక్టర్ వైయస్సార్ లైఫ్ ఎచీవ్మెంట్, ఎచీవ్మెంట్ అవార్డును ప్రకటించడం మంచి పరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్ తెలియజేశారు. ఈ విధంగా విశాఖపట్నానికి చెందినటువంటి ప్రజా గాయకుడు దేవిశ్రీ కి డాక్టర్ వైయస్ఆర్ సాఫల్య పురస్కారం ఇవ్వటం జరిగింది అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేస్తానని రవీంద్ర అన్నారు. మట్టిలో మాణిక్యాలను గుర్తించడంలో సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఎవరు సాటిరారు అని అన్నారు. దేవిశ్రీ పాటలు ఈ సమాజాన్ని జాగృతం చేస్తాయని, దేవిశ్రీ పాటలు ప్రజల మన్ననలు పొందాయని, పేద సామాన్య మధ్య తరగతి ప్రజలు జీవితాల పై రాసిన పాటలు ప్రజల మనసును గెలిచిన ప్రజా గాయకుడు గా పేరు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా దేవిశ్రీ ఇంటికెళ్లి ఘనంగా సత్కరించారు. వంగపండు అడుగుజాడల్లో నడుస్తూ వంగపండు తర్వాత ప్రజా గాయకుడు గా దేవిశ్రీ పేరు ప్రఖ్యాతలు సంపాదించారని ఎక్కడ ఉద్యమం జరిగితే అక్కడ దేవిశ్రీ పాట ఉంటుందని రవీంద్ర అన్నారు. ఇటువంటి పురస్కారాలు భవిష్యత్తులో ఇంకా ఎన్నో రావాలని ఆకాక్షించారు.

సుమారు పదిహేను వందల పాటలు రాసినటువంటి రచయిత మన ఉత్తరాంధ్రలో పుట్టడం గర్వకారణమని అటువంటి ప్రజా కవులు కళాకారులు కాపాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని రవీంద్ర అన్నారు. గత ప్రభుత్వం అనేక అక్రమ కేసులు దేవిశ్రీ పై పెట్టిందని వాటికి భయపడక అంచెలంచెలుగా ఎదుగుతూ ఇంకా ఎక్కువ పాటలు రాశారని అన్నారు. ప్రజా కళలు ను ప్రజా కళాకారులు ను కాపాడడంలో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ ముందే ఉంటారని అన్నారు. పర్యావరణం, విధ్వంసకర అభివృద్ధి, జీవ వైవిధ్యం, నిరక్షరాస్యత, మద్యపాన నిషేధం నేటి మానవసంబంధాల పై అనేక పాటలు రాస్తూ తెలుగు రాష్ట్రాలలో గుర్తింపు కలిగినటువంటి దేవిశ్రీకి ఈ అవార్డు రావడం పట్ల మేమంతా చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నామని రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో లో బెవర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న వెలగపూడి

**వైకాపా అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్**



విశాఖపట్నం : వి ఎం ఆర్ డి ఏ మాస్టర్ ప్లాన్ లో భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని , ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా విశాఖ ను తీర్చిదిద్దే ప్రయత్నం లో భాగంగా రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి నిమగ్నమయ్యారని వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. విశాఖ కు ఇంతకు ముందు ఎవరూ కనీసం ఆలోచన చేయని విధంగా విశాఖ రాజధాని గా ఉన్నత ప్రమాణాలతో, భవిష్యత్తు తరాల కోసం వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తున్న సంగతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

అమరావతి ముద్దు విశాఖ వద్దు అనే నినాదంతో పనిచేసే వెలగపూడి మీకు మీ పార్టీ కి విశాఖ అభివృద్ధి ఏమాత్రం రుచించదు అనుటలో ఎలాంటి సందేహం అక్కర్లేదు అన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నపుడు సంపద అంతా అమరావతికి తరలించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన విషయాలు ఎవరికి తెలియవు బాబు అని ఎద్దేవా చేశారు.

విశాఖలో 3 సార్లు గెలిచినప్పటికి కనీసం విశాఖ అభివృద్ధి కోసం తమరు ఎన్నిసార్లు అసెంబ్లీ లో ప్రస్తావించారో ప్రజలకు తెలుసునని అన్నారు. గత కార్పొరేటర్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా మీ తీరు మారకపోవడం దౌర్భాగ్యం అని అన్నారు. విశాఖ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, నిజాయితీ గా, ఎన్నడూ లేనివిధంగా పరిపాలన వ్యవస్థ ను అందిస్తున్న వైసీపీ ప్రభుత్వం పై బురద చల్లుట మానుకోవాలని తెలిపారు.

3 సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన మీరు ముడసర్లోవ పార్కు అభివృద్ధి కోసం మీ ప్రభుత్వ అధికారం లో ఉన్న సమయంలో ఎన్ని సార్లు అభివృద్ధి ప్లాన్లు రచించారో చెప్పగలరా బాబు.. టీడీపీ అధికారంలో ఉనప్పడు విశాఖ నగర వ్యాప్తంగా ఎన్ని బెల్టు షాపులు పెట్టాలి, ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు అక్రమించుకొవాలో ప్లాన్లు మాత్రం బాగా వేశారు అనే విషయం ప్రజలకు తెలుసు బాబు.. ప్రజలకు ఎలాగో ఏమి చేయవు కనీసం భవిష్యత్తు తరాలకోసం వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలకు, రూపకల్పన కు సలహాలు సూచనలు చేసి విశాఖ అభివృద్ధి కి పాటుపడాలని విజ్ఞప్తి చేస్తున్నా బాబు..

మాస్టర్ ప్లాన్ బాగాలేదు అనేకంటే తమ ఆలోచన ఏంటో తెలియపరిస్తే ప్రజలు సంతోశిస్తారని, స్క్రిఫ్ట్ రాజకీయాలు కాకుండా విశాఖ అభివృద్ధి లో భాగస్వామ్యం అవండి బాబు..

ప్రజలు ఏమైపోయినా మీ అమరావతి , మీ రియల్ ఎస్టేట్ రాజకీయాల కోసం నిరంతరం పరితపిస్తే భవిష్యత్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# మాల్స్ దుకాణాల్లో జీవీఎంసీ ప్రత్యేక నిఘా



విశాఖపట్నం : కొవిడ్ నిబంధనలు పాటించని మాల్స్ దుకాణాల వద్ద గురువారం జీవీఎంసీ ప్రత్యేక నిఘా విభాగం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి పలువురికి అపరాధ రుసుం విధించారు. దీనిలో భాగంగా బిర్లాకూడలి వద్ద ఉన్న డీమార్ట్, స్పెన్సర్స్ పలు మాల్స్ వద్ద తనిఖీల్లో చేపట్టారు. డీమార్ట్ వద్ద సామాజిక దూరంటించేలా యాజమాన్యం ఎట్టవంటి చర్యలు తీసుకోకపోవడం, మాస్క్ ధరించాలని నిబంధన సక్రమగా అమలు చేయకపోవడంతో యాజమాన్యానికి రూ 2వేల జరిమా నా విధించారు. మాల్స్ దుకాణాల వద్ద సామాజిక దూరం, విధిగా మాస్క్, శానిటైజర్ రాసుకునేలా కచ్చితంగా చర్యలు తీసుకోవాలని, లేనిచో ప్రతి రోజు నిరంతరతనిఖీలు నిర్వహించి జరిమానా విధిస్తామని అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో టౌన్ప్లానింగ్ అధికారిణి ప్రమీలారాణి, ఆర్ ఐ చంద్రశేఖర్, శానిటరీ ఇన్ స్పెక్టర్లు చిట్టిబాబు, రామకృష్ణ, సీతారాం, సూరిబాబు పలువురు జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.




రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం తాడేపల్లి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న విద్యా దీవెన 2వ విడత కార్యక్రమంలో జిల్లా లో కలెక్టర్ కార్యాలయం నుంచి జివియంసి మేయరు హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ గోవింద రావు, రమణ మూర్తి, జెడి.,సాంఘీక సంక్షేమ శాఖ, ఇతర అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వేద పారాయణ స్కీమ్ పోస్టులు భర్తీ చేయాలి

## - శ్రీ స్వామి స్వరూపానందేంద్ర

### - ఋషికేష్ లో పీఠాధిపతులను కలిసిన టీటీడీ ప్రతినిధులు - శ్రీవారి శేష వస్త్రం అందజేత

ఋషికేష్ : తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతినిధులు విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసారు. శ్రీవారి శేష వస్త్రంతో పాటు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ప్రస్తుతం ఋషికేష్ లో ఉన్న పీఠాధిపతులు చాతుర్మాస్య దీక్ష చేపట్టిన సందర్భంగా శ్రీవారి ప్రసాదాన్ని అందజేసారు. వేదస్వస్తి నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా సాగింది. ప్రధానార్చకులు శ్రీనివాస దీక్షితులు, జేఈవో ధర్మారెడ్డి స్వామీజీని కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతినిధులతో స్వామీజీ పలు ధార్మిక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సుందరకాండ పారాయణ పూర్తవడంతో బాలకాండ పారాయణకు శ్రీకారం చుట్టామని టీటీడీ ప్రతినిధులు స్వామీజీ దృష్టికి తీసుకొచ్చారు. పారాయణ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భక్తి భావం పెరుగుతోందని వివరించారు. వేద పారాయణ స్కీమ్ ద్వారా పారాయణదారుల పోస్టులను త్వరితంగా భర్తీ చేయాలని టీటీడీ అధికారులకు స్వామి స్వరూపానందేంద్ర సూచించారు.





వేద విద్యాభ్యాసం పూర్తి చేసుకుని అనేక మంది విద్యార్థులు వేద పారాయణదారుల పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

వేద పరిరక్షణ కోసం ఈ పోస్టులను తక్షణం భర్తీ చేయాల్సిన అవసరముందని స్వామీజీ గుర్తుచేశారు. దీనికి స్పందించిన అధికారులు త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కోవిడ్ జాగ్రత్తలను పాటించడంలో టీటీడీ చేపడుతున్న చర్యలు ఆదర్శవంతంగా ఉన్నాయని స్వరూపానందేంద్ర స్వామి అభినందించారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి కోవిడ్ సమయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా మరిన్ని చర్యలు చేపట్టాలన్నారు.

# సమస్యల పరిష్కార దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజక వర్గంలో గల ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు గురు వారం గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయం విచ్చేసి తమ సమస్యలను కె.కె.రాజుకి స్వయంగా విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసు కుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు.మరికొన్ని సంబం ధిత అధికారు లకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# హోం శాఖ పరిశీలనలో దిశ బిల్లులు

## రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపించిన రెండు దిశ బిల్లులను పరిశీలిన అనంతరం తమ అభిప్రాయాలను జోడించి తదుపరి ఆమోదం కోసం హోం మంత్రిత్వ శాఖకు పంపినట్లు కేంద్ర మహిళాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి స్మృతి ఇరానీ గురువారం రాజ్యసభలో ప్రకటించారు. వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విషయం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించిన దిశ బిల్లు - క్రిమినల్ లా (సవరణ) బిల్లు, మహిళలు, చిన్నారులపై జరిగే అకృత్యాల విచారణకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ఉద్దేశంగా రూపొందించిన బిల్లులపై హోం మంత్రిత్వ శాఖ తమ మంత్రిత్వ శాఖ అభిప్రాయాలను కోరినట్లు ఆమె తెలిపారు. దిశ (క్రిమినల్ లా సవరణ) బిల్లుపై అభిప్రాయాలను కోరుతూ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి 2020 జనవరి 21న తమ మంత్రిత్వ శాఖకు చేరినట్లు మంత్రి చెప్పారు. ఈ బిల్లుపై మా మంత్రిత్వ శాఖ అభిప్రాయాలను హోం మంత్రిత్వ శాఖకు పంపించాం. అనంతరం మా అభిప్రాయాలతోపాటు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు ఈ బిల్లుపై వెల్లడించిన అభిప్రాయాలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొన్ని వివరణలు కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన వివరణలను జత చేస్తూ తిరిగి హోం మంత్రిత్వ శాఖ ఆ బిల్లును మా మంత్రిత్వ శాఖకు పంపించింది. వీటిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మా మంత్రిత్వ శాఖ అభిప్రాయాలను క్రోడీకరించి తిరిగి గత జూన్ 15న ఈ బిల్లును హోం మంత్రిత్వ శాఖకు పంపించినట్లు ఆమె వెల్లడించారు. మహిళలు, చిన్నారులపై జరిగే లైంగిక అత్యాచార నేరాలనుత్వరితగతిన విచారించేందుకు వీలుగా ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటుకు ఉద్దేశించిన మరో బిల్లు 2020 జనవరి 29న హోం మంత్రిత్వ శాఖ నుంచి తమ మంత్రిత్వ శాఖకు చేరినట్లు మంత్రి తెలిపారు. దీనిపై కూడా తమ అభిప్రాయాలను హోం మంత్రిత్వ శాఖకు పంపించడం జరిగింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ముసాయిదా బిల్లును ఈ ఏడాది జనవరి 11న హోం మంత్రిత్వ శాఖ తమ మంత్రిత్వ శాఖ పరిశీలనకు పంపింది. దానిపై కూడా మా అభిప్రాయాలను హోం మంత్రిత్వ శాఖకు తెలియచేయడం జరిగింది. ఈ రెండు దిశ బిల్లులు ప్రస్తుతం హోం మంత్రిత్వ శాఖ పరిశీలనలో ఉన్నాయని మంత్రి తెలియచేశారు.

### రాష్ట్రంలో 28 ఏకలవ్య మోడల్ స్కూళ్ళు

ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ళు మంజూరైనట్లు గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీమతి రేణుక సింగ్ తెలిపారు. రాజ్యసభలో గురువారం శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు మంజూరైన 28 ఏకలవ్య స్కూళ్ళలో 11 విశాఖపట్నం జిల్లాలోను 6 తూర్పు గోదావరి జిల్లాలోను ఉన్నట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా ఏకలవ్య స్కూళ్ళలో నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు అవసరమైన విధాన నిర్ణయాలు తీసుకుని సహకరించడానికి వీలుగా 2019లో గిరిజన విద్యార్థుల జాతీయ విద్యా సంఘాన్ని (ఎన్ఈఎస్‌టీఎస్)ను నెలకొల్పడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ సంస్థను నెలకొల్పిన తొలి ఏడాదిలోనే ఆంధ్రప్రదేశ్‌లోని ఏకలవ్య స్కూళ్ళలో 92 శాతం మంది టెన్త్ విద్యార్థులు, 88 శాతం మంది ఇంటర్ విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని మంత్రి వెల్లడించారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో 13 మంది ఇంజనీరింగ్ కోర్సుల్లోను, 11 మంది మెడికల్ కోర్సుల్లోను 21 మంది ఇతర ప్రొఫెనల్ కోర్సుల్లో ప్రవేశాలు పొందారని తెలిపారు. ఏకలవ్య విద్యాలయాల్లో విద్యార్థులు జేఈఈ, నీట్‌లో కూడా రాణించేందుకు వీలుగా దక్షణ ఫౌండేషన్ ద్వారా ఎంపిక చేసిన ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేకంగా కోచింగ్ ఇస్తున్నట్లు ఆమె చెప్పారు.

### మహిళల కోసం రాష్ట్రంలో 14 దిశ కేంద్రాలు

హింసకు గురవుతూ ఆపదలో ఉన్న మహిళలను ఆదుకునేందుకు రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 14 దిశ కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మహిళాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి స్మృతి ఇరానీ చెప్పారు. రాజ్యసభలో గురువారం విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబుస్తూ చిత్తూరు జిల్లాకు మంజూరు చేసిన రెండు కేంద్రాలలో ఒకటి ఇంకా పని ప్రారంభించలేదని తెలిపారు. హింసకు గురై విపత్తును ఎదుర్కొంటున్న మహిళలకు పోలీసు రక్షణ, వైద్య, న్యాయ సహాయం, న్యాయ సలహాలు, కౌన్సిలింగ్ సేవలతోపాటు వారికి ఆశ్రయం కల్పించేందు ఉద్దేశంతో సమీకృత సేవలను అందించే విధంగా దిశ కేంద్రాలను తీర్చిదిద్దినట్లు మంత్రి చెప్పారు. ఆపదలో ఉన్న మహిళలకు దిశ కేంద్రాల్లో రేయింబవళ్ళు సేవలు అందించడం జరుగుతుంది. మహిళల సాధికారతను సాధించే విధంగా వారికి రక్షణ, భద్రత కల్పించేందుకు మిషన్ శక్తి కార్యక్రమం కింద ఆయాల జిల్లాల్లో దిశ కేంద్రాల స్థాపన జరిగినట్లు మంత్రి చెప్పారు.

# సచివాలయ కార్యదర్శులకు శిక్షణా తరగతులు



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డా. జి. సృజన గురు వారం జివిఎంసి ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు, వార్డు ప్రత్యేకాది కారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఎం.ఎ.బీయు.డి. కి సంబందించిన ఆరు రకాల సచివాలయ కార్యదర్శులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు ఏపిహెచ్ఆర్ డి తరుపున ఆన్లైన్ లో "సిస్కొ వెబెక్స్"(CISCO Webex) ద్వారా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని, కార్యదర్శులందరూ ఉదయం 8.45 గంటలకు మొబైల్ ఫోన్ లోనే హాజరు అవ్వాలని, మెడికల్ లీవ్ లోనూ, మెటర్నటీ లీవ్ లో ఉన్నవారు కూడా తమ మొబైల్ ఫోన్లో నుండి క్లాసులకు హాజరు వాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు ఆన్లైన్ క్లాసులో పాల్గొని తదుపరి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంతం 5 గంటల వరకు వారి వారి సచివాలయాలలో యధావిధిగా విధులను నిర్వహించాలని ఆదేశించారు. అందరు జోనల్ కమిషనర్లు, నోడల్ అధికారులుగా వ్యవహరించాలని, వారి దిగువ స్థాయి సిబ్బందిని ప్రోగ్రాం ఇంచార్జ్ లుగా ఏర్పాటు చేసుకుని ఈ శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని విజయవంతం అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు.

# నూతన విద్యా విధానంలో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం

## ప్రధాని నరేంద్ర మోదీ



విశాఖపట్నం : నూతన విద్యా విధానంలో నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నూతన విద్యా విధానం ప్రవేశపెట్టి ఏడాది కాలం పూర్తవుతున్న సందర్భంగా ఆయన వర్చువల్ విధానంలో విద్యాసంస్థలనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఆర్.శివ ప్రసాద్, డీన్‌లు ఆచార్య కె.రమాసుధ, డి.లలిత భాస్కరి, డి.ఆర్ ఆర్.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com